

ప్రతి కుటుంబానికి అండగా ఉంటాం

నవతెలంగాణ -మహమ్మదాబాద్

మండల పరిధిలోని ఆముదాల గడ్డ తాండకు చెందిన కిషన్ నాయక్ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న. పరిగి మాజీ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు టి రామ్మోహన్ రెడ్డి ఆదేశాఅనుసారం గాదిర్యాల్ గ్రామ స్థానిక కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి తక్షణ ఆర్థిక సహాయంగా రూ:5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల నిరుపేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో మాచారం గోపాల్ రెడ్డి,గండిటి చంద్రయ్య, తిరుపతయ్య, జూలపల్లి రాములు,రవి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ



మహబూబ్‌నగర్

1

గురువారం 3 ఆగస్టు 2023

గ్రామపంచాయతీ సిబ్బందిని క్రమబద్ధీకరించాలి

నవతెలంగాణ- మిడ్జిల్

గ్రామపంచాయతీ వర్కర్లను ప్రభుత్వం కంబదీకరించాలని గ్రామపంచాయతీ వర్కర్ల సంఘం మండల అధ్యక్షులు జంగయ్య ప్రభుత్వాన్ని కోరారు. 11వ పీఆర్సీ లో నిర్ణయించిన మినిమం బేసిక్ రూ. 19 వేల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రమాదం జరిగిన కార్మికునికి 10 లక్షల రూపాయలు నష్ట పరియాలు ప్రభుత్వం చెల్లించాలని ఆదివారాలు పండగలకు సెలవులు ఇవ్వా లన్నారు.ట్రాక్టర్ డ్రైవర్లకు ప్రభుత్వం ద్వారానే లైసెన్సులు ఇప్పియాలని తెలిపారు.కార్యక్రమంలో నరసింహ, యాదయ్య, బాలస్వామి, మణెమ్మ, వెంకటమ్మ ,బాలమణి, రాములమ్మ,భాగ్యమ్మ, గ్రామాల పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

కొంపముంచుతున్న మల్టీపర్పస్

- 51 జీవో రద్దే లక్ష్యంగా జీపీ కార్మికుల సమ్మె
- పది నెలలుగా జీతాలందక అప్పుల్లోకి కుటుంబాలు
- కనీస వేతనాలు అమలు చేయాలి

గ్రామ పంచాయతీ పాలనాపరంగా చిన్నదే. కానీ పనులు అనేకం. వివిధ రకాల పనులన్నీ గ్రామ సర్పంచు, పంచాయతీ సెక్రెటరీల ఆధ్వర్యంలోనే కొనసాగుతాయి. అక్కడ వారు చెప్పిందే వేదం.. కాదంటే కార్మికుల బతుకులు ఘోరం. చెప్పిన పని చేయకుంటే చీవాట్లు తప్పవు. అయినా.. కార్మికుల ఫైళ్లపై సంతాకాలు చేయరు. జీతాలు చెల్లించరు. ప్రతి నెలా ఇవ్వాల్సిన శానిటేషన్ కిట్లు ఇవ్వరు. ఇదీ నేడు వనపర్తి జిల్లా పరిధిలోని గ్రామాల్లో కొనసాగుతున్న పంచాయతీ కార్మికుల దుస్థితి. దీనంతటికీ కారణం ఒక్కటే మల్టీపర్పస్ విధానం. దాన్ని అమలు చేయడంలో పంచాయతీలు అనుసరిస్తున్న తీరే ఇందుకు నిదర్శనం. ఈ దుర్భరమైన పరిస్థితి ఒక్క వనపర్తి జిల్లాలోనే కాదు.. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే స్థితి కొనసాగుతుండటం విశేషం.



నవతెలంగాణ - వనపర్తి

ప్రతి గ్రామం పరిశుభ్రత పాటించాలంటే దాని పరిధిలో పని చేసే కార్మికులదే కీలకపాత్ర. అంతటి ప్రాధాన్యత కలిగిన గ్రామ పంచాయతీ కార్మికులను పట్టి పీడిస్తున్న సమస్య మల్టీపర్పస్ విధానం. ఈ విధానం 2019 అక్టోబర్ నుంచి అమలులోకి వచ్చింది. ఈ జీవోతో పంచాయతీల్లో ఔట్ సోర్సింగ్ పద్ధతిన పని చేసే కారోబార్, బిల్ కలెక్టర్, డ్రైవర్లు, స్వీపర్లు, వాటర్‌మెన్ వంటి కార్మికులంతా 24 గంటలు పనిలో ఉండేలా చేస్తోంది. దీని ఫలితంగా చిన్న, పెద్ద గ్రామ పంచాయతీల్లో ఉదయం నాలుగు గంటల నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు వివిధ రకాల పనుల్లో నిరంతరాయంగా ఒత్తిడికిలోనవుతూ పని చేయాల్సి వస్తోంది.

మల్టీపర్పస్‌తో పెరిగిన పని భారం..

ప్రతి పంచాయతీ కార్మికుడు ఉదయం ఐదు లేదా ఆరు గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పనిలో ఉండాలి. కానీ దాదాపు తొమ్మిది 10 గంటలు పని చేయిస్తున్నారు. ఉదయం రోడ్లు, మురుగు కాలువల పరిశుభ్రత, తాగునీటి విడుదలతో పాటు ప్రతి పనికీ ఉపయోగిస్తున్నారు. ఆఫీసు వేళల్లో అధికారుల పర్యటనలు, గ్రామంలో ప్రభుత్వం చేపట్టే ప్రతి పనిలోనూ వినియోగం పెరగింది. చివరకు పైపులైన్ పనులు, ఆఫీసుల్లో రికార్డులు రాయడం పాఠశాలల్లో బాత్‌రూంలు శుభ్రపర్చడం, సర్పంచుల ఇంటి వద్ద ఊడిగం చేయడం వంటి పనులన్నీ చేయిస్తున్నారు. చెప్పిన పని చేయకపోతే జీతాలు ఇవ్వడానికి సర్పంచులు సంతకాలు చేయకుండా నానా తిప్పలు పెడుతున్నారు. ఇలా రోజుల తరబడి ఆలస్యం చేయడంతో పాటు జీతాల్లో కోతలు పెట్టడం, ఉద్యోగాల నుంచి తొలగించడం కోసమెరుపు.

4.60 లక్షల జనాభాకు.. 1069 మంది కార్మికులు

2011 జనాభా లెక్కల ప్రకారం వనపర్తి జిల్లాలో 4.60 లక్షల జనాభా ఉంది. ప్రస్తుతం ఐదున్నర లక్షలకు పెరిగిందని అంచనా. 500 మందికి ఒకరు పారిశుధ్య కార్మికుడి చొప్పున పంచాయతీల్లో పని చేసేవారుండాలి. నేడు జిల్లా పరిధిలోని 255 గ్రామ పంచాయతీలకుగానూ 1069 మంది కార్మికులు పని చేస్తున్నారు. వీరికి ప్రతి నెలా జీపీల్లో హాజరు శాతాన్ని బట్టి మండల పరిషత్ కార్యాలయం నుంచి 9600 చొప్పున జీతాలు చెల్లిస్తున్నారు. జీవో 51ని రద్దు చేసి, జీవో నెంబర్ 60 ప్రకారం 11వ పీఆర్‌సీని అమలు చేయాలని, కనీస వేతనాలు ఇవ్వాలని కార్మికులు 26 రోజులకు పైగా కార్మికులు సమ్మె చేస్తున్నారు.

శానిటేషన్ కిట్లు అందక అనారోగ్యం..

పంచాయతీల్లో పని చేస్తే కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా వారి వ్యక్తిగత పరిశుభ్రత కోసం శానిటేషన్ కిట్లను అందజేస్తోంది. ఈ కిట్టులో బట్టల సబ్బులు, స్నానం సబ్బులు, సర్ఫు, కొబ్బరి నూనెలు, శానిటేషన్ గ్లౌజ్‌లు, శానిటైజర్‌లు గ్రామ పంచాయతీల పరిధిలోనే ప్రతి నెలా ఇవ్వాలి. కానీ అలా అందించకుండా ఐదారు నెలలకోమారు అందిస్తున్నారు. దీంతో ఆర్థిక భారంతో అప్పులు కావడంతో పాటు రోగాల బారిన పడుతున్నారు. యేడాదికి రెండు సార్లు ఇవ్వాల్సిన రెండు జతల బట్టలను కూడా రెండు, మూడేళ్లకోసారి ఇస్తున్నారని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆరు నెలల నుంచి జీతాల్లేవు..

నేను 12 యేళ్ల నుంచి పని చేస్తున్నా. పని భారం రెండు, మూడు గంటలు పెరగింది. ఆ పని, ఈ పనంటూ బెదిరిస్తున్నారు. చెప్పినప్పుడే చేయలేదని ఇప్పటికీ ఆరు నెలల జీతాలు ఇవ్వలేదు. నెలకు ఇచ్చే 9,600 సరిపోవడం లేదు. కార్మికులకు మల్టీపర్పస్ విధానాన్ని ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలి. కనీస వేతనం ఇవ్వాలి. సమస్యలను పరిష్కరించాలి.

- రాంచంద్రయ్య, గ్రామ పంచాయతీ కార్మిక సంఘం మండల కార్యదర్శి, వనపర్తి.

పనులెన్నీ చేస్తున్నా.. కనీస వేతనం లేదు

పంచాయతీ పరిధిలో ప్రతి పని చేస్తున్నాం. చివరకు రికార్డులు కూడా రాస్తున్నాం. ఆఫీసు, స్కూళ్లు, ప్రజా ప్రతినిధుల ఇండ్ల దగ్గర చేస్తున్నాం. కానీ పనికి తగిన వేతనం లేదు. కనీస వేతనం కావాలి. కొన్ని పంచాయతీల్లో కార్మికులను నాయకులు బెదిరిస్తున్నరు. ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ, పీఎఫ్ ప్రభుత్వం కల్పించాలి.

- శ్రీనివాస్, గ్రామ పంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు, వనపర్తి.

మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి.



జీపీల్లో అమలవుతున్న మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి. ప్రతి కార్మికుడికి ప్రమాద భీమా 10 లక్షలు చెల్లించాలి. గుర్తింపు కార్డులు ఇవ్వాలి. కనీస వేతనాలు అమలు చేయాలి. క్యాటగిరీల వారీగా వేతనాలు పెంచాలి. కార్మికులపై ఒత్తిడిని తగ్గించాలి. కార్మికుల ఆరోగ్యానికి ప్రభుత్వం ప్రాధాన్యమివ్వాలి.

- మండ్ల రాజు, గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు, వనపర్తి జిల్లా.

9, 10 మహా ధర్నా



మహబూబ్ నగర్ : కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ ఆగస్టు 9 10 తేదీలలో మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు కార్మిక సంఘాల నాయకులు ప్రకటించారు.బుధవారం సెంట్రల్ ట్రేడ్ యూనియన్లు సిఐటియు, ఏఐటీయూసీ ,ఐఎఫ్టియు ,ఐ ఎన్ టి యు సి ,బిఆర్‌టియు, టిఎస్‌టియుసి తదితర సంఘాల ఆధ్వర్యంలో మహా పడవు ఆగస్టు 9, 10 మహా ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలు సిఐటియు జిల్లా కార్యాలయంలో విడుదల చేశారు . ఈ సందర్భంగా నల్లవెల్లి కురుమూర్తి ,రామ్మోహన్ వెంకటేష్, రాములు యాదవ్ తదితరులు మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలు చేపడుతూ కార్మిక వ్యతిరేక విధానాలు శరవేగంగా అమలు చేస్తుందన్నారు. కార్మిక చట్టాల స్థానంలో నాలుగు లేబర్ కోడ్లు తెచ్చి కార్మిక హక్కులను కాలరాస్తుందన్నారు. దేశవ్యాప్తంగా 12 సెంట్రల్ ట్రేడ్ యూనియన్లు స్థానిక కార్మిక సంఘాలు బ్యాంకు ,ఎల్ఐసి, డిఫెన్స్ తదితర సంఘాల భాగస్వామ్యంతో ఆగస్టు 9,10 మహా పడావు పేరుతో మహాధర్నా నిర్వహిస్తున్నామ తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్వతయ్య ,వీరేందర్, కృష్ణయ్య, శివన్న పాల్గొన్నారు.

విద్యార్థులపై పోలీసులు దాడి, అక్రమ అరెస్టులు ఎత్తివేయాలి : ఎస్ఎఫ్ఐ



మహబూబ్ నగర్ : కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానం 2020ని రద్దు చేయాలని చేపట్టిన చలో రాజ్ భవన్ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులపై దాడి చేసి అక్రమ కేసులు పెట్టడానికి వెంటనే ఎత్తివేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు భరత్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో విద్యార్థులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు భరత్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలతో ఎలాంటి చర్చ జరపకుండా కరోనా సమయంలో పార్లమెంట్లో బిల్లు పెట్టి చర్చ లేకుండా ఆమోదింపజేసిన నూతన జాతీయ విద్యావిధానంతో ప్రభుత్వ విద్యరంగం సంక్షోభంలోకి పోతుందన్నారు. తక్షణమే నూతన విద్యావిధానం వెనక్కి తీసుకుని ఈ దేశ విద్యారంగాని కాపాడాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు నందు. నాయకులు తరుణ్, మొగిలి, శ్రీనాథ్, విద్యార్థులు పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వం కులమతాల మధ్య చిచ్చు..

- కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ



మహబూబ్ నగర్ : బీజేపీ రెండో సారి దేశంలో అధికారంలోకి వచ్చిన తర్వాత కుల మతాల మధ్య చిచ్చు బెట్టి విద్వేషాలు రెచ్చగొడుతుందని కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ అన్నారు. బుధవారం కేవీపీఎస్ మహబూబ్ నగర్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు కావలి పరశురాం అధ్యక్షతన సీఐటీయూ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూలి బీజేపీ రెండవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత కులం మతం పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతుందన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలలో దళిత గిరిజనులపై దాడులు పెరిగాయన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికలలో రాజకీయ లబ్ధి పొందడానికి మణిపూర్లో మంటలు రేపుతుందన్నారు. మణిపూర్‌లో శాంతి నెలకొల్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో లక్ష్మీదేవి, ఆది విష్ణు, వెంకట్ రాములు, నాగరాజు, మొగులయ్య వేణు ప్రసాద్, శ్రీకాంత్ ,తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం : ఎమ్మెల్యే



జడ్చర్ల : జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో 25వ వార్డు వికాస్ నగర్ కాలనిలో రూ.10.00 లక్షలతో చేపట్టనున్నానూతన మైనార్టీ కమ్యూనిటీ హాల్, కాంపౌండ్ వాల్ కు శంకుస్థాపన చేసిన .అలాగే 14వ వార్డు దామోదర సంజీవయ్య కాలనీలో మహిళా సంఘం భవనానికి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వం మున్సిపాలిటీ పరిధిలోని అభివృద్ధి పనులను పూర్తి చేసిందన్నారు. ప్రతి వార్డులో సీసీ రోడ్లు కమ్యూనిటీ హాల్స్ డ్రైనేజీలు పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దోరపల్లి లక్ష్మీ రవీందర్, వైస్ చైర్మన్ సారిక రామ్మోహన్, మూడ డైరెక్టర్లు శ్రీకాంత్, ఇమ్ము, కౌన్సిలర్లు జ్యోతి కృష్ణారెడ్డి, లతా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మురళి, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు రామ్మోహన్, పట్లోళ్ల నాగిరెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం

మహబూబ్ నగర్ : జిల్లా కేంద్రం రామయ్యబౌలీలోగల హజ్రత్ షేక్ రఫియోద్దీన్ షా ఖాద్రీ దర్గా ఉర్సు వేడుకలను ఈనెల 7వ తేదీన ఘనంగా నిర్వహిస్తున్నట్లు దర్గా ముతవల్లీ షేక్ సైఫోద్దీన్ ఖాద్రీ తెలిపారు. జిల్లా కేంద్రం రామయ్యబౌలిలోని కమ్యూనిటీహాల్లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆ రోజు రాత్రి 7 గంటలకు గంధోత్సవ వేడుకలు ఉంటాయని తెలిపారు. రాత్రి 9 గంటలకు అల్మాస్ ఫంక్షన్ హాల్ లో ధార్మిక సభ ఉంటుందని తెలిపారు. వేడుకల్లో హైదరాబాద్ కు చెందిన మహ్మద్ రఫీయోద్దీన్ హుస్సేని, మహ్మద్ మహమూద్ హుస్సేని, మహ్మద్ అబ్దుల్ మొయిజ్, అబ్దుల్ మొహిమిన్, రిజ్వాన్ పాషా ఖాద్రీ, ఇస్తేకార్, కర్నూల్ కు చెందిన హుస్సేని పీర్ హుస్సేని, కర్నాటకలోని గోగి షరీఫ్ కు చెందిన సయ్యద్ షా చందా హుస్సేని తదితర ధార్మిక వేత్తలు పాల్గొని సందేశాలు ఇస్తారని తెలిపారు. సమావేశంలో ఇబ్రాహీం నక్షబంది, జహంగీర్ పాషా ఖాద్రీ, మహ్మద్ మజహర్ షరీఫ్, ఖాదర్ షరీఫ్, ఆసిఫ్ షర్ఫీ, మహ్మద్ మతీన్, మహ్మద్ పర్వేజ్, మహ్మద్ సోహైల్, ఉమర్, ఓవేజ్ తదితరులు పాల్గొన్నారు.

28వ రోజుకు చేరిన స్కూల్ స్వీపర్ల సమ్మె

మహబూబ్ నగర్ : స్కూల్ స్వీపర్ల సమస్యల పరిష్కరించాలని 38 రోజులకు చేరింది. బుధవారం ధర్నా చౌక్ లో జరుగుతున్న నిరవధిక సమ్మెలో జిల్లా గౌరవ అధ్యక్షులు విజయకుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల స్కూలు స్వీపర్లు రిలే నిరాహార దీక్షలు చేస్తుంటే పట్టించుకోవడంలేదని వారు విమర్శించారు. నెలకు 1623 మరికొందరికి నాలుగువేల రూపాయలు కుటుంబం ఎలా గడుస్తుందని వారు విమర్శించారు. అదేవిధంగా మన జిల్లా మంత్రులు శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డి, జిల్లా జడ్పీ చైర్మన్ ఎన్నిసార్లు వినతి పత్రాలిచ్చిన స్కూల్ స్వీపర్ల సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. ఇప్పటికైనా స్కూలుస్వీపర్లకు కనీస వేతనం రూ. 27 వేల ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమాల్లో జిల్లా అధ్యక్షులు ఎస్ చంద్రాయుడు, కోయిలకొండ మండల అధ్యక్షులు రాములు ,బాలానగర్ మండల అధ్యక్షులు యాదయ్య విజయ్ కుమార్, రత్నమాల ,జడ్చర్ల మండల అరుణమ్మ ,శివమ్మ రాములమ్మ ,ఆంజనేయులు, భరత్ ,రామస్వామి, భూత్పూర్ మండల అధ్యక్షులు వెంకటయ్య, ఘన్పూర్ మండల్ నారాయణ నర్సింగౌడ్, వెంకటేష్ ,జిన్నారం ఆంజనేయులు, మౌలానా, నర్సింలు మన్యమయ్య తదితరులు పాల్గొన్నారు.

9న ఐటీ ఉద్యోగాల జాబ్ మేళా


- మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్



మహబూబ్ నగర్ : యువతకు స్థానికంగానే ఉద్యోగాలు కల్పించాలన్న ఏకైక ధ్యేయంతో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ ఆధ్వర్యంలో ఈనెల 9న మహబూబ్‌నగర్, శిల్పారామంలో మెగా జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక, పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లో ఈ అంశంపై మంత్రి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాటాడుతూ ఈ జాబ్ మేళా లో సుమారు 10కి పైగా ఐటి కంపెనీలు పాల్గొంటున్నాయని, 9వ తేదీ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జాబ్ మేళా ఉంటుందన్నారు. మహబూబ్ నగర్ నియోజకవర్గానికి చెందిన యువతీ యువకులు ముఖ్యంగా పాలిటెక్నిక్ , డిగ్రీ, ఇంజనీరింగ్ ఆపై చదివిన అభ్యర్థులందరూ ఈ జాబ్ మేళాకు హాజరు కావచ్చునని ఆయన స్పష్టం చేశారు. ఒకప్పుడు పాలమూరు అంటేనే కూలీలకు ప్రపంచ ప్రసిద్ధి అని... ఇప్పుడు మహబూబ్ నగర్ లోనే ఐటీ కారిడార్ ఏర్పాటు చేసి ఇక్కడ సాఫ్ట్ వేర్ ఉద్యోగాలను కల్పిస్తున్నామన్నారు. మొదటి విడతన 10కి పైగా కంపెనీలు సుమారు 650 మంది అభ్యర్థులకు ఉద్యోగాలు కల్పించనున్నాయని తెలిపారు. జువన్ టెక్నాలజీస్ ఐ ఎన్ సీ, ముల్లెర్ డాట్ కనెక్ట్, అర్బన్ టెక్, ఐటి విజన్ 360 డాట్ బిజ్, అమర రాజా, భారత్ క్లౌడ్, ఈ గ్రోవ్ సిస్టమ్స్, ఫోర్ వోక్స్, హెచ్ ఆర్ హెచ్ ఆర్ హెచ్ నెక్స్, ఎస్.టు ఇంటిగ్రేటెడ్ ఐఎన్‌సీ, తదితర మల్టీ నేషనల్ కంపెనీలు ఐటి ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. ప్రారంభ దశలో మహబూబ్ నగర్ నియోజకవర్గానికి సంబంధించిన అభ్యర్థులకు ఈ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. వచ్చే ఏడాది అమర రాజా ద్వారా మరో 10 వేల మందికి ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు మంత్రి తెలిపారు. హన్వాడలో ఫుడ్ పార్కును సైతం ప్రారంభించనున్నట్లు మంత్రి వెల్లడించారు. షాద్ నగర్ వరకు ఏర్పాటు కానున్న మెట్రో రైలు సేవలను భవిష్యత్తులో మహబూబ్ నగర్ ఐటీ పార్క్ వరకు విస్తరించి పట్టణ వాసులకు కూడా మెట్రో సౌకర్యం కల్పిస్తామన్నారు. జిల్లా కలెక్టర్ జి .రవి నాయక్, టాస్క్ సీఈవో శ్రీకాంత్ సిన్హా, టాస్క్ డైరెక్టర్ ప్రదీప్, రాష్ట్ర ప్రభుత్వ ఐటి ఇన్వెస్ట్ సీఈవో విజయ్ రంగినేని, జిల్లా ఎస్పీ కే. నరసింహ తదితరులు ఈ మీడియా ప్రతినిధుల పాల్గొన్నారు.

సామాజిక ఉద్యమాలకు అర్థం చెప్పే పుస్తకం

- రైతు ఉద్యమ స్ఫూర్తితో కమ్యూనిస్టు సభ్యత్వం తీసుకున్న అంబేద్కర్
- నవ తెలంగాణ, ప్రజాశక్తి మాజీ సంపాదకులు ఎస్ వినయ్ కుమార్



నవతెలంగాణ -మహబూబ్ నగర్

ఓ దళిత కమ్యూనిస్టు జ్ఞాపకాల పుస్తకం సామాజిక ఉద్యమాలకు అర్థం చెబుతుందని ప్రజాశక్తి, నవ తెలంగాణ దినపత్రికల మాజీ సంపాదకులు ఎస్.వినయ్‌కుమార్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రెడ్ క్రాస్ మీటింగ్ సమావేశంలో జరిగిన ఓ దళిత కమ్యూనిస్టు జ్ఞాపకాల పుస్తకాన్ని కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ ఆవిష్కరించారు. కేవీపీఎస్ ,టిపిఎస్‌కె, సీఐటీయూ సంయుక్తంగా నిర్వహించిన ఈ పుస్తక ఆవిష్కరణకు వి కురుమూర్తి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో సామాజిక ఉద్యమాలకు అంచివేతకు తిరుగుబాటులకు కేంద్రం మహారాష్ట్ర కేంద్రంగా ఉందని వారు గుర్తు చేశారు. ఈ పుస్తకం మొత్తం చదివితే సామాజిక ఉద్యమాలు, ప్రజా ఉద్యమాలు కార్మిక ఉద్యమాలు రైతు ఉద్యమాలు ఐక్యంగా నిర్వహించాలని అప్పుడే అనుకున్న లక్ష్యం సాధిస్తామని అర్థమవుతుందన్నారు. సామాజిక ఉద్యమాలు దరిద్ర జీవితాన్ని గడిపి అంటరానితనం తాగునీటి నిర్వహించిన అంబేద్కర్ వారి కుటుంబం చివరకు అన్ని ఉద్యమాలు కలిస్తేనే సమస్యకు పరిష్కారం దొరుకుతుందన్నారు. జ్యోతిరావు పూలే పెట్టిన పాఠశాలల్లో విద్యార్థులు చదువుకొని బ్రిటిష్ పాలనలో అనేక ఆటుపోట్లు ,అణిచివేతలతో ఎదిగిన వ్యక్తి జీవిత పోరాటంలో ఎక్కడ రాజీ పడలేదన్నారు. మహారాష్ట్రలో సామాజిక ఉద్యమాలతో పాటు రైతు ఉద్యమాలకు నాయకత్వం వహిస్తున్న కమ్యూనిస్టులు ఆ పోరాటాలను అధ్యయనం చేసిన అంబేద్కర్ కమ్యూనిస్టు సభ్యత్వం తీసుకున్నాడని తెలిపారు. కార్మిక ఉద్యమ నాయకుడు బీటీ రణదీవే తో పరిచయం ఏర్పడి ప్రపంచ కార్మిక సదస్సులు అంబేద్కర్ చేసిన ప్రసంగం భారతదేశంలో దళితులు జీవిస్తున్న స్థితిగతులు ప్రపంచానికి తెలిశాయన్నారు. ప్రతి సామాజిక ఉద్యమకారులు ఈ పుస్తకాన్ని తప్పక చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర నాయకులు ఏ రాములు ,సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే



మహమ్మదాబాద్ : గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని దేశయిపల్లి గ్రామంలో గొర్రెల పంపిణీలో కార్యక్రమంలో భాగంగా ఆర్ మంది లబ్ధిదారులకు ఆరు యూనిట్ల గొర్రెలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గొల్ల కురుమల జీవితంలో వెలుగులు నింపేందుకు గొర్రెల పంపిణీ పథకాన్ని అమల్లోకి తెచ్చింది అని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సబ్సిడీపై గొర్రెలను పంపిణీ చేస్తున్న దన్నారు. . ఇప్పటికే పలువురికి తొలి విడతలో గొర్రెలను అందజేసిందన్నారు. వీటిని పొందిన లబ్ధిదారులు ఏటేటా గొర్రెల మంద పెరిగి పోతుండడంతో మంచి ఆదాయాన్ని అర్జిస్తున్నారని తెలిపారు.జీవనోపాధి పై భరోసా ఏర్పడుతుందన్నారు. మండలంలోని మంగంపేట గ్రామంలో రూర్ బన్7 లక్షల నిధులతో నూతన బస్సెల్టర్... ప్రారంభించారు. అదే గ్రామంలో నూతన బీసీ కమ్యూనిటీ హాల్ కు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి మాచారం శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ మాధవి రాజకుమార్ రెడ్డి, పిఎసిఎస్సి వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, అధికారులు మహమ్మదాబాద్ తహసీల్దార్ ఆంజనేయులు, వెటర్నరీ డాక్టర్ రాంప్రసాద్ గౌడ్,ఏఈ ముతిన్, మహమ్మదాబాద్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బిక్షపతి, గండీడ్ మండల పార్టీ అధ్యక్షులు పెంట్యానాయక్, సర్పంచులు పి వెంకట్రాంరెడ్డి,రఘు యాదవ్, శ్రీనివాస్, ఎంపీటీసీలు గుళ్ళ చెన్నయ్య, గోపాల్ నాయక్, నాయకులు గోపాల్ రెడ్డి, తిరుమలరెడ్డి, కోట్ల రాములు పాల్గొన్నారు.

గండీడ్ : మండల పరిధిలోని పెద్దవార్వాల్ గ్రామంలో బుధవారం పరిగి ఎమ్మెల్యే మహేశ్ రెడ్డి రెండో విడత గొర్రెల పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలనుప్రవేశపెట్టిందని,గొల్ల కురుమలకు కూడా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి సబ్సిడీ ద్వారా ఆరు యూనిట్లను లబ్దిదారులకు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి,వైస్ఎంపీపీ ఈశ్వరయ్యగౌడ్,మాజీ గ్రంథాలయ చైర్మన్ గోపాల్ రెడ్డి రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు గోపాల్,గ్రామ సర్పంచ్ లలితా చెన్నారెడ్డి,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెంట్యానాయక్,కోఆప్షన్ మెంబర్ సలీం, గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు, నాయకులు బాలవర్ధన్ రెడ్డి,రాజిరెడ్డి,కాశీనాథ్ రెడ్డి పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్‌కు కాలం చెల్లింది

- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జిఎంఆర్



మహబూబ్ నగర్ : జిల్లా కేంద్రంలో మంత్రి శ్రీనివాస్ గౌడ్ భూ కబ్జాలపై బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని,ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్ కు కాలం చెల్లిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జి మధుసూదన్ రెడ్డి తెలిపారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిన్న జిల్లా మంత్రి శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు టీపీసీసీ అధ్యక్షులు శ్రీ. రేవంత్ రెడ్డి పై చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. టీపీసీసీ అధ్యక్షులు శ్రీ. రేవంత్ రెడ్డి చేసిన వాక్యాల్లో ఎలాంటి తప్పు లేదని, ఉమ్మడి జిల్లాలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మంత్రులు చేసిన భూకబ్జాలపై పూర్తి ఆధారాలు ఉన్నాయన్నారు. పూర్తి ఆధారాలతోనే ఆరోపణలు చేశారని ఈ ఆరోపణలపై కాంగ్రెస్ పార్టీ బహిరంగ చర్చకు సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. మంత్రి శ్రీనివాస్ గౌడ్ కు రేవంత్ రెడ్డిని విమర్శించే నైతిక అర్హత లేదన్నారు. నిన్న దేవరకద్ర కాంట్రాక్టర్ కామ్ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కట్టిన కోయిల్ సాగర్ ప్రాజెక్ట్ వద్ద నీళ్ల వదులుతూ కాంగ్రెస్ పార్టీ 50 ఏళ్లలో ఏమి చేయలేదని ప్రగల్భాలు పలకడం అతని అవివేకానికి నిదర్శనమన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కోయిల్ సాగర్ ద్వారా చివరి ఆయికట్టు వరకు రైతాంగానికి రెండు పంటలకు నీరందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు. వసంతా రాఘవేంద్ర రాజు, జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్ లింగం నాయక్, భూత్పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కేశిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , భూత్పూర్‌మండలకాంగ్రెస్ నాయకులు విజయ్‌గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

'ప్రజాహిత పాదయాత్రతో బీఆర్ఎస్ నాయకులకు భయం'

మిడ్జిల్ : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిరుద్ రెడ్డి ప్రజాహిత పాదయాత్రతో బీఆర్ఎస్ నాయకులకు భయం పుట్టిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి జిల్లా కార్యదర్శి సంపత్ కుమార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ విమర్శించారు. బుధవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎంపీటీసీ సభ్యులు గౌస్,నరసింహ, రాజారెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మండలంలో ఏ ఒక్క గ్రామంలో కూడా డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేదన్నారు. మండల కేంద్రంలో పేదలకు ఇండ్లు నిర్మిస్తామని చెప్పి ఉన్న ఇండ్లను కూల్చిన నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శిస్తారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న కులవృత్తులకు బీసీ బంధు, దళితులకు దళిత బంధ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజల కోసం పనిచేసే అనిరుద్ రెడ్డిని విమర్శిస్తే సహించమన్నారు.విలేకరుల సమావేశంలో, మున్ననూర్ సర్పంచ్ జంగయ్య, శంకర్ నాయక్ ,మల్లికార్జున్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు ఉస్మాన్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువజన కార్యదర్శి బంగారు, పర్వతాలు, రాజునాయక్ ,బీరప్ప, కృష్ణయాదవ్ ,లాలూ, శ్రీశైలం , తదితరులు పాల్గొన్నారు.

పోరాటాలను ఉధృతం చేద్దాం : సీఐటీయూ

మహబూబ్ నగర్ : కార్మిక పోరాటాలను ఉధృతం చేద్దామని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి అన్నారు. బుధవారం సిఐటియు జిల్లా విస్తృత స్థాయి సమావేశం దీప్లా నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె 29 రోజులుగా కొన సాగుతున్న సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవ హరిస్తుందన్నారు. వారు దళితులు కాబట్టే సమస్యల పరిష్కా రానికి ప్రభుత్వం ముందుకు రావడం లేదని తీవ్రంగా ధ్వజమెత్తారు. అంగన్వాడీ ఆశాలపై తీవ్ర పని ఒత్తిడి పెరిగిందన్నారు.మున్సిపల్ కార్మికులను కాంట్రాక్ట్ ఔట్సో ర్సింగ్ వారిని పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చి వాగ్దానం అమలు పరచలేదన్నారు. ఈ క్రమంలో ఆగస్టు 9 10 మహా ధర్నా చేపడుతు న్నామన్నారు. కార్యక్రమంలో నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వరదగాలన్న, మున్సిపల్ యూనియన్ ,జిల్లా కార్యదర్శి ఎర్ర నరసింహులు ,కేశవులు ఆశా యూనియన్ జిల్లా కార్యదర్శి సాధన, మహాలక్ష్మి గ్రామపంచాయతీ జిల్లా కార్యదర్శి వెంకటేష్ గౌడ్ ,రాజు నారాయణ మైబు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు చంద్రకాంత్ ,షంబర్ యూనియన్ జిల్లా కార్యదర్శి ముక్తారన్ తదితరులు పాల్గొన్నారు.



కొనసాగుతున్న స్వీపర్ల రిలే నిరాహార దీక్షలు

నవతెలంగాణ -వనపర్తి



వనపర్తి జిల్లా కేంద్రంలో జీతాలు పెంచాలని పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్ల రిలే నిరాహార దీక్షలు బుధవారం 38వ రోజుకు చేరాయి. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కే మాసన్న మాట్లాడుతూ స్వీపర్లతో దశాబ్దాలుగా వెట్టిచాకిరి చేయిస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి వీఆర్ఏల ఉద్యమానికి స్పందించి వారిని రెగ్యులర్ ఉద్యోగులుగా పలు ప్రభుత్వ శాఖల్లో సర్దుబాటుకు నిర్ణయం తీసుకున్నారన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసేందుకు ఆమోదముద్ర వేశారన్నారు. స్వీపర్లపై కనికరం చూపి జీతాలు పెంచాలని కోరారు. స్వీపర్ల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శోభారాణి, ఖాజా పాషా స్వీపర్లు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీపీ

నవతెలంగాణ- ఆత్మకుర్



ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ బంగారు శ్రీనివాసులు అన్నారు. ఆత్మకూరు పట్టణంలో బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీపీ బంగారు శ్రీనివాసులు హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాలలో ప్రజల ఉపాధి నిమిత్తం ఏర్పాటు చేసిన గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా 13 విడత సామాజిక తనిఖీ భాగంగా మండలంలోని 13 గ్రామాలలోని తనిఖీ నివేదికలను వివరించారు. కార్యక్రమంలో,అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ , అధికారులు, ఉపాధి హామీ అధికారులు, గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రైతు పక్షపాతి కేసీఆర్

- ప్రతిపక్షాలవి నిరాధార ఆరోపణలు
- సంత స్థలం కోసం శాశ్వత పరిష్కారం
- చేరికల సభలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ- పెబ్బేరు

భారతదేశం లోనే తెలంగాణ ప్రభుత్వం సంక్షేమంలో ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. బుధవారం రాత్రి పెబ్బేరు పురపాలక కేంద్రంలో వివిధ పార్టీల నుండి టిఆర్ఎస్ లో చేరికల సందర్భంగా మంత్రి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అంతకముందు సుభాష్ చౌరస్తా నందు ముఖ్యమంత్రి కెసిఆర్ రుణమాఫీ అమలకు ప్రకటన చేయడంతో తెలంగాణ తల్లి విగ్రహానికి భారీ పూలమాల వేశారు. అనంతరం సంతస్థలంలో ఏర్పాటుచేసిన సభలో మంత్రి మాట్లాడారు. రుణమాఫీతో 70 లక్షల మంది లబ్ధి పొందనున్నారని మంత్రి అన్నారు. తన కల సహకారం అయిందని భవిష్యత్తులో తెలంగాణ ఎలా అభివృద్ధి చెందాలో అనే ఉద్దేశంతో 20 సంవత్సరాల కిందటే గులాబీ జెండా పట్టాను అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేశానని మంత్రి అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో వ్యవసాయ శాఖ ద్వారా రెండున్నర కోట్ల మంది ప్రజలకు సేవలు అందించే భాగ్యం కలిగినందుకు గర్వంగా ఉందన్నారు. 24 గంటలు ఉచిత కరెంటు రైతుబంధు రైతు బీమా రుణమాఫీ దేశంలో ఏ రాష్ట్రంలో లేవన్నారు. రాబోయే రోజుల్లో అసెంబ్లీ పునర్విభజన జరిగితే ప్రస్తుతం తెలంగాణలో ఉన్న 119 అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు మొత్తం 151 అవుతాయని అందులో పెబ్బేరు అసెంబ్లీ నియోజకవర్గం అవుతుందన్నారు. తొందరలోనే రెవెన్యూ





డివిజన్ గా పెబ్బేరును ఏర్పాటు చేస్తామని మంత్రి అన్నారు. ప్రతిపక్ష పార్టీల నిరాధార ఆరోపణలపై మంత్రి బగ్గుమన్నారు. రాష్ట్రంలోనే పెబ్బేరు సంత ప్రసిద్ధి చెందిందని పెబ్బేరు అభివృద్ధికి కల్పతరుగా ఉందని ,అలాంటి స్థలం విషయంలో తనపై నిరాధార ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అన్నారు. పూర్వకాలం నుండి సంత జరిగే స్థలం వేణుగోపాలస్వామి ఆలయ పూజారులపై ఉందని మంత్రి వివరించారు. తను న్యాయవాదిగా ఉన్నప్పుడు వేణుగోపాలస్వామి ఆలయ భూమి అప్పట్లో ఆలయ పూజారులపై ఉందని గుర్తు చేశారు ప్రజలకు సేవ చేసేందుకు తాను రాజకీయాలకు వచ్చాక న్యాయవాద వృత్తి వదిలేశాను అన్నారు. ఆ తర్వాత పూజారులు న్యాయవాదితో హైకోర్టులో కేసు వేశారన్నారు. చట్ట ప్రకారం ఆలయ పూజారులకు స్థలంపై ప్రభుత్వం ఓ ఆర్ సి ఇచ్చి హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందన్నారు. అలాంటి విషయంలో కోర్టులను ప్రభావితం చేసే శక్తి ఎవరికీ లేదు అన్నారు. కొందరు పనిగట్టుకొని తనపై రాజకీయ లబ్ధి కోసం నిరాహార ఆరోపణలు చేశారని దాన్ని తాను పట్టించుకోలేదన్నారు. అట్టి నిరాధార ఆరోపణలపై అదే స్థలంలో యదార్థంగా ప్రజలకు మంత్రి వివరించారు. పెబ్బేరు పట్టణ ప్రజల అభివృద్ధికి ఆదేరువుగా ఉన్న స్థలాన్ని శాశ్వత పరిష్కారం కోసం కృషి చేశానని పూజారులతో ప్రభుత్వం తరఫున మాట్లాడి 16 ఎకరాల స్థలాన్ని కేటాయించానన్నారు. పూర్తిగా ఉన్న స్థలాన్ని సాధించేందుకు నిరాధార ఆరోపణలు చేసిన వారు స్థలం మొత్తం ప్రభుత్వానికే ఇచ్చేలా చట్టం తీసుకువస్తే దానికి నేను కూడా వస్తానన్నారు. ఆరోపణలు చేసిన వారు స్థలం సాధించేందుకు ఎవరు ముందుకు రాకపోవడం శోచనీయమన్నారు. జిల్లాలోని పెబ్బేరు పురపాలక కేంద్రాన్ని, మండలాన్ని అన్ని విభాగాల్లో అభివృద్ధి చేశానని రాష్ట్రంలోనే తొలి ఫిషరీస్ కళాశాలను పెబ్బేరులో ఏర్పాటు చేశానన్నారు. రైతు పక్షపాతిగా ఉన్న కేసీఆర్ నాయకత్వంలో వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించే భాగ్యం తనకు కలిగిందన్నారు. రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తానన్నారు. తొందరలోనే పెబ్బేరులో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు అందజేస్తామని సొంత స్థలాలు లేని నిరుపేదలకు ప్రభుత్వం స్థలాలు ఏర్పాటు చేస్తుందని రోడ్డు వెడల్పులో కోల్పోయిన వారికి ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ అందిస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. యువ నాయకులు నరేష్ తో పాటు వివిధ పార్టీలకు చెందిన రెండు వందల మంది కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్ ఎన్నికల సమన్వయ కర్త ప్రమోద్ రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి వైస్ చైర్మన్ కర్ర స్వామి విండో అధ్యక్షులు కోదండరామిరెడ్డి మండల పట్టణ అధ్యక్షులు వనం రాములు దిలీప్ కుమార్ రెడ్డి నాయకులు గౌని బుచ్చారెడ్డి కౌన్సిలర్లు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ అభివృద్ధి పనులతో ప్రజలు ఆశీర్వదించాలి



వనపర్తి : సంక్షేమం, అభివృద్ధిని చూసి ప్రజలు ఆశీర్వదించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. మంగళవారం వనపర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పలువురు న్యాయవాదులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిని కండువాలు కప్పి మంత్రి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతున్నాయని చెప్పారు. ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి, గతంలో జరిగిన అభివృద్ధి పథకాలను, సంక్షేమాన్ని ప్రజలు పరిశీలించాలని ఆయన కోరారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం ప్రజాభివృద్ధి కోసం కృషి చేస్తున్నానని చెప్పారు. నియోజకవర్గంలో తాము చేపట్టిన అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు జయలక్ష్మి, శ్రీదేవి, శంకర్, రఘు సాగర్, యూసుఫ్, షేక్ రియాజ్ అహ్మద్, నరేందర్ బాబు, ప్రవీణ్ కుమార్, భరత్ కుమార్, సతీష్ కుమార్, నవీన్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్ తరానికి బలమైన పునాదులు : మంత్రి

వనపర్తి : భవిష్యత్ తరానికి బలమైన పునాదులు వేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి 30 వార్డులో బీజేపీ నుండి బీఆర్ఎస్ లో చేరిన యువనేత క్రాంతికుమార్ గౌడ్, 200 మంది యువకులకు మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే వనపర్తి క్యాంపు కార్యాలయంలో 3వ వార్డు నుండి 30 మంది టిఆర్ఎస్ లో చేరడంతో వారిని కండువాలు కప్పి పార్టీలోకి మంత్రి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రజలు ఎంతో వెనుకబాటుకు గురయ్యారని మంత్రి చెప్పారు. వనపర్తి పట్టణం వేగంగా విస్తరిస్తున్నదన్నారు. దానికి అనుగుణంగా నీళ్లు, కరంటు, రహదారులు వంటి మౌళిక వసతుల కల్పనకు కృషిచేస్తున్నామని మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, నియోజకవర్గ సమన్వయకర్త ప్రమోద్ రెడ్డి, పట్టణ సమన్వయ కర్త అరుణ్ ప్రకాష్, కౌన్సిలర్లు సమద్, గులాంఖాదర్, నాయకులు తిరుమల్, ప్రేమ్ నాథ్ రెడ్డి, గోపి గౌడ్, మధు, తాండవ కృష్ణారెడ్డి, హరి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : అమరచింత పట్టణంలో బుధవారం ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో 20 మంది యువకులు టిఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగమ్మ ,టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేష్ ముదిరాజ్, పట్టణ అధ్యక్షులు నరసింహులు గౌడ్,టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ సెక్రటరీ సర్పంచులకు షోకాజ్ నోటీసులు జారీ

వనపర్తి : వనపర్తి జిల్లా పరిధిలోని పెద్దమందడి పంచాయతీ సెక్రటరీ, సర్పంచుకు జిల్లా కలెక్టర్ షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు జిల్లా పంచాయతీ అధికారి సురేష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిధుల దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న పంచాయతీ సెక్రటరీ సాజిదా బేగం, గ్రామ సర్పంచు వెంకటస్వామి లకు ప్రాథమిక విచారణ అనంతరం బుధవారం షోకాజ్ నోటీసులు జారీ చేశారని తెలియజేశారు. నిధుల దుర్వినియోగం, రికార్డులు సరిగ్గా నిర్వహించకపోచడం, విధుల పట్ల నిర్లక్ష్యం వహించినందుకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు

నూతన అంబులెన్స్ ప్రారంభం



నవతెలంగాణ- ఆత్మకూరు

అమరచింత పట్టణంలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టబడిన అంబునెన్స్ ను అమర చింత మండలానికి నూతన అంబులెన్స్ ను మంజూరు చేశారు. .అంబులెన్స్ ను స్థానిక డిఎంఆర్ ఆసుపత్రి నందు ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగమ్మ నాగభూషణ గౌడ్, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు రమేష్, పట్టణ అధ్యక్షులు నరసింహులు గౌడ్, టిఆర్ఎస్ నాయకులు రఫీ, కలంపాష, వైద్యులు నిస్సార్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అన్ని కులాలను ఆదుకుంటున్న కేసీఆర్, ఆలన్న

నవ తెలంగాణ - కొత్తకోట

తెలంగాణ రాష్ట్రం లో ఉన్న అన్ని కులాలను, ఆర్థికంగా ఆదుకుంటున్న దేవుళ్లు మన ముఖ్యమంత్రి కేసీఆర్, మా ఎమ్మెల్యే ఆలన్న అని వైస్ ఎంపీపీ వడ్డే శ్రీనివాసులు అన్నారు. బుధవారం దేవరకద్ర పట్టణంలో నియోజకవర్గంలోని 300మందికి బీసీ బంధు సాయం కింద ఎంపికైన లబ్ధిదారులకు లక్ష రూపాయలు అందజేశారు. అందులో భాగంగా కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులు వడ్డే వెంకటేష్, వడ్డే రాములు, వడ్డే కురుమూర్తి, కమ్మరి శివ, కమ్మరి నర్సింహ, శశి కుమార్ సాగర్ లకు ప్రభుత్వం నుండి లక్ష రూపాయల సాయం ఎమ్మెల్యే ఆలన్న చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ నాయకులు శేఖర్ గౌడ్, హెూటల్ రాజు, నక్కల చిన్న నర్సింహ, బక్క గోవర్ధన్, అంజి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు

కొత్తకోట : ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ కోసం పాటుపడే శ్రామికుడు, నికార్సయిన మనిషీ, ఉన్నది ఉన్నట్లుగా మాట్లాడే నైజాం,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా కార్యదర్శి పాపయ్య గారి కృష్ణారెడ్డి జన్మదినాన్ని కాంగ్రెస్ పార్టీ యూత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పల్లేపాగు ప్రశాంత్,టౌన్ ప్రెసిడెంట్ పి.శ్రీనివాస్, చీర్ల నాగన్నమాజీ వార్డ్ సభ్యుడు బాల్ రెడ్డి, రాష్ట్ర ఫిషరీస్ స్టేట్ కమిటీ మెంబర్ వెంకటేష్, మండలం ప్రధాన కార్యదర్శి బీచుపల్లి, సలీం ఖాన్, కురుమ్మన్న, గుంత రమణ,యూత్ కాంగ్రెస్ శ్రీకాంత్, నవీన్ రెడ్డి, రాఘవ రెడ్డి,సాదిక్, రాంరెడ్డి, నానీ యాదవ్,ప్రశాంత్, మురళి యాదవ్, పాల్గొన్నారు.

దోమల నియంత్రణకు ఆయిల్ బాల్స్

మదనాపురం : దోమల నియంత్రణకు వైద్య శాఖ అన్ని చర్యలు చేపడుతుందని హెల్త్ సూపర్ వైజర్ ప్రమీల తెలిపారు.మదనాపురం మండలం దంతనూర్ గ్రామంలోని ఊర బావి పక్కల ఉన్న పాత బావిలో నీరు నిల్వ ఉన్నందున స్థానిక నాయకులతో కలిసి ఆయిల్ బాల్స్ వేశారు.ఈ సందర్భంగా ప్రమీల మాట్లాడారు.ఆయిల్ బాల్స్ వాడటం వల్ల దోమలు లార్వా దశలోనే చనిపోతాయని సూచించారు.సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని వెల్లడించారు.రాత్రి పూట పడుకునేటప్పుడు దోమ తెరలను వాడాలని,కిటికీలకు సన్నటి జాలీలు వాడాలని సూచించారు.కార్యక్రమంలో వైస్ ఎంపిపి యాదమ్మ,పిఏసిఎస్ వైస్ చైర్మన్ చీర్ల శ్రీనివాసులు,సర్పంచ్ శ్రావణిజమ్ములు,డైరెక్టర్ ఆటో నాగరాజు, నాయకులు చుక్క కృష్ణయ్య, ఉప్పరి నారాయణ,హర్షవర్ధన్ రెడ్డి, హరీష్ రెడ్డి, మురళి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

వివిధ పనులకు ప్రొసైడింగ్ లందజేత

ఆత్మకూరు : అమరచింత పట్టణ గ్రామాలలో వివిధ పనుల నిమిత్తంప్రొసీడింగ్స్ కాపీలను ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి బుధవారం అందజేశారు. అమరచింత మున్సిపాలిటీలో వాల్మీకి సోదరుల కమ్యూనిటీ భవన నిర్మాణానికి 10 రూపాయలు ,యాదవ సోదరుల కమ్యూనిటీ భవనానికి రూ. 10 లక్షల ,మండల పరిధిలోని కొంకన్ వానీపల్లి మద్దూర్ గ్రామానికి వెళ్లే మార్గమధ్యంలో నిర్మించనున్న వంతెన నిర్మాణానికి అదనంగా 5 లక్షల రూపాయలు మంజూరు చేశారు. కార్యక్రమంలో ఆయా కమ్యూనిటీ సంఘ నాయకులు, గ్రామ నాయకులు, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

6వ వాల్మీకి బోయల ఆత్మగౌరవ సభ

చిన్నంబావి : మండల కేంద్రంలోఈనెల 6న - బహుజన సమాజ్ పార్టీ(బిఎస్పీ) ఆధ్వర్యంలో కొల్లాపూర్ అసెంబ్లీ మహబూబ్ ఫంక్షన్ హాలులో వాల్మీకి బోయల ఆత్మ గౌరవ సభ నిర్వహిస్తున్నామని బీఎస్పీ అసెంబ్లీ అధ్యక్షుడు మునిస్వామి అన్నారు. మండల కేంద్రంలోని బీఎస్పీ కార్యాలయంలో పోస్టర్ను ఆవిష్క రించారు.కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వెంకటేష్ మండలకార్యదర్శి కృష్ణ, బొల్లి.కురమయ్య,రామకృష్ణ, హరి,నాగరాజు, పాల్గొన్నారు.

వ్యక్తిపై కేసు నమోదు

రేవల్లి : రేవల్లి మండలానికి సంబంధించిన రాములు కూతురు మాన్య (22) పది నెలల క్రితం, పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామానికి చెందిన శ్రీనుకు పెద్దల సమక్షంలో పెండ్లి జరిపించారు. మూడు నెలల వరకు బాగానే ఉన్నారు, ఆ తర్వాత భర్త రోజు తాగి వచ్చి అదనపు కట్నం కోసం వేధిస్తున్నాడని, అత్తమామలు కూడా వేధించడంతో మాన్య అనే అమ్మాయి తన పుట్టిన ఊరు మండల కేంద్రంలో ఉన్న పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఎస్సై శివ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు.

ఓటర్ జాబితా సవరణకు సూచనలివ్వండి

- రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశంలో కలెక్టర్

నవతెలంగాణ- వనపర్తి



జిల్లాలో సవరించిన నూతన ఓటరు జాబితాకు అనుగుణంగా ప్రస్తుతం ఉన్న పోలింగ్ స్టేషన్లకు అదనముగా ఏమైనా పోలింగ్ స్టేషన్ లు అవసరం ఉంటే సూచనలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పొలిటికల్ పార్టీ ప్రతినిధులను కోరారు. బుధవారం ఉదయం వనపర్తి ఆర్డీవో కార్యాలయంలో అన్ని పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఓటరు జాబితాలో కొత్త ఓటర్లు నమోదు కావడం, కొంతమంది ఇతర పోలింగ్ స్టేషన్లకు మారడం లేదా నియోజకవర్గం మారడం వంటి మార్పులు చేర్పులు జరిగాయని ఇందుకు అనుగుణంగా జిల్లాలో ప్రస్తుతం ఉన్న పోలింగ్ స్టేషన్లకు అదనముగ పోలింగ్ స్టేషన్ల సంఖ్యను పెంచడం లేదా వాటికి ఇతర స్థలాలకు మార్చడం వంటి సూచనలు ఉంటే చెప్పాలని పొలిటికల్ పార్టీ ప్రతినిధులను కోరారు. ఇందుకు స్పందించిన పార్టీ ప్రతినిధులు కొన్ని సూచనలు చేశారు. వాటిని క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలించి తగు నివేదిక ఇవ్వాల్సిందిగా ఆర్డీవో ను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవో పద్మావతి, పొలిటికల్ పార్టీ ప్రతినిధులు, ఎలక్షన్ సెక్షన్ సూపరింటెంట్ రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి: సీఐటీయూ

వనపర్తి : గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట జిపి కార్మికులు చేపట్టిన సమ్మె బుధవారానికి 28వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు గత 28 రోజుల నుంచి సమ్మె చేస్తున్నా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సిగ్గుచేటని



విమర్శించారు. పనిచేసిన కార్మికులకు ఇప్పటివరకు పెండింగ్లో 6 నుంచి 8 నెలల జీతాలు పెండింగ్లో ఉన్నాయన్నారు. జేఏసీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన కోరికలను పరిష్కరించాలని చలో హైదరాబాద్ పిలుపుని స్తామని పుట్టాఅంజనేయులు డిమాండ్ చేశారు. లేదంటే చలో హైదరాబాద్ కార్యక్రమానికి కార్మికు లంతా సిద్ధమవుతున్నారని తెలిపారు. అదేవిధంగా ప్రగతి భవన్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. సీఐటీయూ నాయకులు మద్దిలేటి, ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ . లక్ష్మీ , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఎస్.రాజు లు మద్దతు తెలిపారు. గ్రామ పంచాయతీ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ మండల నాయకులు హన్మంతు,పరశురాములు, శ్రీనివాసులు, బాలకృష్ణ ,స్వామి, నర్సమ్మ ,రాములు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వస్తే 500 కే గ్యాస్ సిలిండర్: చిన్నారెడ్డి

వనపర్తి : కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో కేంద్రంలో అధికారంలోకి తీసుకొస్తే సామాన్య ప్రజానీకానికి అందరికీ 500 కే గ్యాస్ సిలిండరును అందిస్తామని ఏఐసిసి కార్యదర్శి, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రం జమ్మిచెట్టు నుంచి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో పాదయాత్రను బుధవారం మాజీ మంత్రి చిన్నారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పాదయాత్రలో ప్రతి ఇంటికి తిరిగి ప్రజలతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. మహిళలకు 500 కే గ్యాస్ సిలిండర్ ఇస్తామన్నారు. భూమిలేని నిరుపేదలకు ప్రతి ఏడాది 12 వేల రూపాయలు, 18 సంవత్సరాల పైబడిన విద్యార్థినిలకు ఎలక్ట్రిక్ స్కూటీ, కౌలు రైతుకు ఎకరానికి 5000 పెట్టుబడి సాయంఅందజేస్తామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి ఎస్సీ, ఎస్టీకి ఆరు లక్షలు సాయం అందిస్తామని ఇంటింటికి తిరుగుతూ 18, 19, 21 వార్డులు తిరుగుతూ ప్రజలకు హామీ ఇచ్చారు. 21 వ వార్డులో హరిజనవాడ కర్రెమ్మ గుడిలోని కర్రెమ్మను దర్శించుకున్నారు. మాజీ మంత్రి చిన్నారెడ్డికి వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, కాంగ్రెస్ పార్టీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరూ కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ మైనార్టీ రాష్ట్ర నాయకులు కమ్మర్ మియా ఓబీసీ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి సేవాలాల్ రాష్ట్ర నాయకులు సిరాజుద్దీన్ మాజీ జెడ్పిటిసి రాజేశ్వర్ రెడ్డి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొంకి వెంకటేష్ మత్స్యకార జిల్లా అధ్యక్షులు నందిమల్ల యాదయ్య, మైనార్టీ జిల్లా అధ్యక్షులు సమ్మద్, మియా మున్సిపల్ కౌన్సిలర్ సుమిత్ర, యాదగిరి, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ మెంటపల్లి రాములు ఎస్టీ సెల్ పట్టణ అధ్యక్షులు ఎల్లన్న యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాబా వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి వెంకటేష్ ఆసిఫ్ మియా సేవాదళ్ జిల్లా అధ్యక్షులు జానకి రాములు వనపర్తి పట్టణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నరసింహా పోయి పెద్దమందడి సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాజు సీనియర్ నాయకులు వెంకటేశ్వర రెడ్డి వెంకటేష్ వనపర్తి మండల అధ్యక్షుడు వెంకట్ నారాయణ పెద్దమందడి మండల అధ్యక్షులు పెంటన్న ఎస్ ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు రోహిత్ గోపాల్పేట మండలం ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ రెడ్డి ధర్మారెడ్డి బాబు రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి గంధం లక్ష్మయ్య ఇంద్ర నాగన్న సీతన్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు పిట్టల శీను అబ్దుల్లా యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు రాగి అక్షయ్ ఇండియన్ భాష ద్యారపోగు విజయ్ రాజన్ ద్యారపోగు శివశంకర్ ద్యారపోగు శివ భాష చిట్టెమ్మ జయమ్మ కే శివ వెంకటేష్ మోజెర్ల మన్యం రామన్నెం ఆర్ల నర్సిర్ బిక్కు మియా బషీర్ ముఖీద్ ఖదీర్ జావిద్ తదితరులు పాల్గొన్నారు.

పశువులకు గాలి కుంటూ టీకాలు

వీపనగండ్ల : మండల పరిధిలోని కల్వరాల్ల గ్రామంలో బుధవారం రోజు పూలకు పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలి కుంటూ టీకాలు, నట్టల నివారణ మందులను వేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రఘునాథ్ రెడ్డి, పశు వైద్య సిబ్బంది శివాజీ, పాల్గొన్నారు

పెబ్బేరు : పశు వైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం పెబ్బేరు మండలం యాపర్ల గ్రామం లో గోజాతి, గేదె జాతి పశువులలో గాలి కుంటూ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహిం చినట్లు పశువైద్యాధికారి మాధవి తెలిపారు. మొత్తం 447 పశువులకు గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలు, నట్టల నివారణ మందులు వేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు ఆంజనేయులు, నరసింహ, వెంకటయ్య తదితరులు , కొండన్న, నాగమణి, ప్రగతి, వెటర్నరీ జలీల్ఆఫీస్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ

వీపనగండ్ల మండల పరిధిలోని సంగినేనిపల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి బుధవారంగ్రామసర్పంచ్ ఆర్, మౌలాలి, ఎంపీడీవో కథలప్ప భూమి పూజ చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 20 లక్షలు వ్యయంతో నూతన భవన గ్రామపంచాయతీ నిర్మాణానికి నిధులు మంజూరు చేశారని సర్పంచి పేర్కొన్నారు. కార్యక్రమంలో. మాజీ సర్పంచ్ విజయ భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఉడత కృష్ణయ్య, మాజీ ఉపసర్పంచ్ రాముడు దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు మీసాల మోహన్,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, తెలంగాణ కల్లుగీతా కార్మిక సంఘం జిల్లా నాయకులు రామచంద్రయ్య గౌడ్ పాల్గొన్నారు

'పుకార్లు నమ్మొద్దు టీఆర్ఎస్‌లోనే ఉన్నాం'

నవతెలంగాణ- పెబ్బేరు



కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న పుకార్లను నమ్మవద్దు తాము టిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నాం అని బూడిదపాడు సర్పంచ్ బొగ్గు భాగ్యమ్మ వెల్లడించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్ కుమారుడు టీఆర్ఎస్ నాయకుడు శివశంకర్, మండల పార్టీ అధ్యక్షులు వనం రాములు, నాయకులు ఆవుల కురుమూర్తి, పెద్దింటి వెంకటేశులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల గ్రామానికి మాజీ ఎమ్మెల్యే చిన్నారెడ్డి వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్పంచ్ తో పాటు టిఆర్ఎస్ నాయకులు పెద్ద బాలయ్య, గొల్ల రాముడు, సురేందర్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి కాంగ్రెస్ లో చేరుతున్నారు అని తప్పుడు ప్రచారం చేశారని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న తప్పుడు పుకార్లను ఎవరు నమ్మవద్దు అన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో అనేక అభివృద్ధి పనులు చేశామన్నారు. 45 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణాలు, కమ్యూనిటీ భవనాలకు 13 లక్షలు, మజీద్ నిర్మాణానికి ఐదు లక్షలు, అంగన్వాడి భవనం కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ఐదు లక్షలు ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలు మంత్రి సహకారంతో పూర్తి చేశామన్నారు. రాబోయే రోజుల్లో మంత్రి నిరంజన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని వారు స్పష్టం చేశారు.

విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

వీపనగండ్ల : మండల పరిధిలోని తుంకుంట గ్రామంలో విద్యుత్ షాక్కు గురై వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకున్నది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం తుంకుంట గ్రామానికి చెందిన వేమన్న వయసు 50 కోళ్ల ఫారం షెడ్డు దగ్గర విద్యుత్ వైర్లు సరిచేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్కు గురై మృతి చెందారు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి

ఘనంగా తల్లిపాల వారోత్సవం

ఆత్మకూర్ : ఆత్మకూరు పట్టణంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్స వాలను నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్ మాట్లా డుతూ ప్రభుత్వం అందించే సహాయాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ యాదమ్మ, ఆంజనేయులు ,సిడిపిఓ భారతి, గర్భిణులు ,చిన్నారులు పాల్గొన్నారు.

తెలంగాణ ముదిరాజ్ మహాసభ అధ్యక్ష కార్యదర్శుల ఎంపిక



నవ తెలంగాణ మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ ముదిరాజ్ మహాసభ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా నూకం వెంకటేష్, సందు యాదగిరి లను నియమించారు.బుధవారం హైదరా బాద్ లోని మినిస్టర్ క్వార్టర్స్ లో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ చేతుల మీదగా నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గుండ్లపల్లి శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బల్ల సతయ్య,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మందుల వరలక్ష్మిముదిరాజ్ యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లుడు జగన్ , నాగర్ కర్నూల్ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగనమోని కిరణ్ లు పాల్గొని మాట్లాడారు. అధ్యక్షులు గా నూకం వెంకటేష్ ను, ప్రధాన కార్యదర్శిగా సందు యాదగిరి లతో పాటు కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎర్రవోలు మహేష్, ఉపాధ్యక్షులు గా మల్లేష్,వెంకటయ్య లను నియమించామన్నారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నూకం వెంకటయ్య సందు యాదగిరి ,నాగర్ కర్నూల్ జిల్లా తెనుగొళ్ళ జిల్లా భవన సాధన కమిటీ జిల్లా కన్వీనర్ పెబ్బేటి మల్లికార్జున్, జిల్లా మత్స్య సహకార సంఘం ప్రమోటర్ లు తుమ్మల ఆల్లోజి,గొడుగు సహదేవుడు, నాగర్ కర్నూల్ మండల మత్స్య సహకార సంఘం మండల అధ్యక్షుడు గూళ్ళ హరికృష్ణ, నాయకులు భోలకృష్ణయ్య, బాలస్వామి, శ్రీశైలం, శ్రీను,సిద్ధుల శివ,గడ్డి కోపుల శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ



నాగర్‌కర్నూల్

3

గురువారం 03 ఆగస్టు 2023

ఆలయాల పునర్నిర్మాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే

ఉప్పునుంతల : మండలం పరిధిలోని గువ్వలోనిపల్లి గ్రామంలో బుధవారం శ్రీ ఆంజనేయ స్వామి, శివాలయం ఆలయాల పునర్నిర్మాణాలకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు భూమిపూజ చేసి మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రఘు, మాజీ ఉపసర్పంచ్ మల్లేష్ యాదవ్, నర్సింహ, సుల్తాన్, హన్మంతు, సైదులు, రేనయ్య, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రైతు భీమాకు దరఖాస్తు

బిజినేపల్లి : మండలంలోని కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు జూన్ 18, 2023లోపు పొందిన అర్హత ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ అధికారి నీతిరెడ్డి తెలిపారు. 18-59ఏళ్ల రైతులు రైతుభీమా పథకానికి అర్హులని తెలిపారు. ఆగస్టు 5వ తేదీ ఆఖరి గడువని తెలిపారు. రైతు స్వయంగా వచ్చి దరఖాస్తు ఫారం, పట్టాదారు పాస్ బుక్, ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ ఇచ్చి వ్యవసాయ విస్తరణ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వట్టెం రైతు వేదికలో రైతులు భీమా చేసుకోవాలని తెలిపారు.

ఉపాధి పనుల తనిఖీ

నవ తెలంగాణ-బిజినేపల్లి

మండలంలో మంగనూరు నుండి లట్టుపల్లి వెళ్లే దారిలో రోడ్డు మార్గం నుండి అవెన్యూ ప్లాంటేషన్ పనులను బుధవారం మండల అభివృద్ధి అధికారి ఈ.కృష్ణయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలతో మాట్లాడి వారికి కూలీ డబ్బులు సరిగా వస్తున్నాయా అని, రోజువారి కూలి ఎంత పడుతుందని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీఓ రాములు నాయక్, ఏపీవో మల్లికార్జున్, ఆయా గ్రామ సర్పంచులు, ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

వరద బాధితులకు పబ్లిక్ క్లబ్ చేయూత

అచ్చంపేట రూరల్ : యూత్ కాంగ్రెస్ అచ్చంపేట ఆధ్వర్యంలో వరద బాధితులకు సహాయార్థమై చేపట్టిన విరాళాల సేకరణకు పబ్లిక్ క్లబ్, అచ్చంపేట తరపున 64 కిలోల మంచినూనె పంపిణీ చేస్తున్నట్లు పబ్లిక్ క్లబ్ అధ్యక్షులు డి.సతీష్‌కుమార్ బుధవారం తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ మాజీ అధ్యక్షులు వెన్ను శ్రీనివాసులు, వద్ది చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి అంగిరేకుల గోపాల్, కార్యవర్గ సభ్యులు కేతేపల్లి వెంకటేష్, ఆకుల వెంకటేష్, వి.శరత్ గౌడ్, క్లబ్ సభ్యులు పిల్లి హరిశ్చంద్ర, కే.ఎల్.నారాయణ రావు, గౌరీ శంకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్‌రెడ్డి, అజయ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అడ్మిషన్స్ గడువు పొడగింపు

కొల్లాపూర్ రూరల్ : డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ అడ్మిషన్స్ గడువును ఆగస్టు16 వరకు పొడిగించినట్లు ప్రిన్సిపల్ ఇ.రామరాజు యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓపెన్ డిగ్రీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ కావలసిన విద్యార్థులు ఆన్‌లైన్ లేదా కాలేజీకి వచ్చి అడ్మిషన్ కావచ్చొన్నారు. అడ్మిషన్ కావాలనుకున్న విద్యార్థులు ఎస్ఎస్‌సీ మెమో, ఇంటర్ మెమో, కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోస్ తీసుకొని ఆగస్టు 16లోపు వచ్చి అడ్మిషన్ పొందగలరన్నారు. అదేవిధంగా రెండవ సంవత్సరం, మూడో సంవత్సరం విద్యార్థులు కూడా అడ్మిషన్లు పొందొచ్చని స్టడీ సెంటర్ కో-ఆర్డినేటర్ ప్రిన్సిపల్ ఇ.రామరాజు యాదవ్ తెలిపారు.

నూతన ఎస్సైకి సన్మానం

తిమ్మాజిపేట : మండల కేంద్రానికి నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ భాస్కర్‌రెడ్డిని బుధవారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మండలంలోని అన్ని గ్రామాల సొసైటీ అధ్యక్షులు, కార్యదర్శులు ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు శాలువాలు కప్పి బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు కావలి లక్ష్మణ్, జిల్లా కమిటీ డైరెక్టర్ ఆవుల ఈశ్వర్ ముదిరాజ్, మండల కమిటీ గౌరవ అధ్యక్షులు డాక్టర్ బాలరాజ్, తదితరులు ఉన్నారు.

'కార్మికుల వేతనాలు పెంచకపోతే సమ్మె తప్పదు'

కొల్లాపూర్ రూరల్ : మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికుల వేతనాలు పెంచకపోతే రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె తప్పదని జేఏసీ నాయకులు రాము అన్నారు. బుధవారం కొల్లాపూర్‌లో జరిగిన మిషన్ భగీరథ కార్మికుల సమావేశంలో రాము మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో కార్మికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నా ప్రభుత్వము నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని ఆరోపించారు. కార్యక్రమంలో సాయి ప్రసాద్, దేవేందర్, గట్టు, రాముడు, శంకర్, కార్తీక్ పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

కొల్లాపూర్ : ఆర్టీసీ డిపోలో కార్మికులతో కలిసి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి బుధవారం ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. టీఎస్ ఆర్టీసీ సంస్థను బలోపేతం చేసి సంస్థ మనుగడను మరో వందేళ్లు నిలిచేలా 43వేల కార్మికుల కుటుంబాల్లో వెలుగులు నింపారన్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఆర్టీసి అధికారులు, కార్మికులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

'కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో సాధ్యమైందా'

అచ్చంపేట : మహారాష్ట్రలో రైతురాజ్యం రావాలని అంటున్న కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో సాధ్యమైందా అని శివసేన రాష్ట్ర అధ్యక్షులు సింకారు శివాజీ ప్రశ్నించారు. బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు రైతురాజ్యం అంటే ఏంటీ బలవంతంగా భూములు లాక్కోవటమేనా.. రైతులకు బేడీలు వేసి జైలుకు పంపడమా అని ప్రశ్నించారు. ఎన్నికల సందర్భంగా లక్ష రుణమాఫీ చేస్తానని ప్రకటించడం ముఖ్యమంత్రి ఇప్పటికీ ఋణ మాఫీ చేయలేదన్నారు. సమావేశంలో శివసేన స్థానిక నాయకులు, విద్యార్థి సేన జిల్లా అధ్యక్షులు మారుతి, యువ సేన జిల్లా అధ్యక్షులు విష్ణు, జిల్లా కార్యదర్శులు సాయి, వెంకటేష్ ఉన్నారు.

శవంతో పోలీస్ స్టేషన్ ముందు ధర్నా

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని దేదినేనిపల్లి గ్రామంలో మంగళవారం బుడమోని కాశన్న(32) అనే యువకుడు అదే గ్రామానికి చెందిన ఓ మహిళతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడని శారద లోకేష్, కిష్టయ్య, శారద రాముడు, శారద శంకర్, మరికొందరు కలిసి రాళ్లతో దాడి చేసి హత్య చేశారు. బుధవారం శవాన్ని పోస్టుమార్టం తీసుకువెళ్లి వస్తుండగా మృతుని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు శవంతో పోలీస్ స్టేషన్ ముందు ధర్నా చేశారు. దీంతో వాహనాలు ఆగిపోయాయి ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు. దాదాపు 2గంటల పాటు ధర్నా కొనసాగింది. విషయం తెలిసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రంగినేని అభిలాష్‌రావు ధర్నా స్థలానికి వచ్చి వివరాలు తెలుసుకొని నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. నిందితులను అరెస్టు చేసే వరకు శవాన్ని ఫ్రిడ్జ్‌లో పెట్టి భద్రపరుస్తామని, నిందితుల అరెస్టు చేస్తే శవాన్ని ఖననం చేస్తామన్నారు. శాంతించిన మృతుని కుటుంబాలు, గ్రామస్తులు శవాన్ని గ్రామానికి తీసుకువెళ్లారు.

'కోడేరు ఎస్సైపై చర్యలు తీసుకోవాలి'

కోడేరు : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ శేఖర్‌రెడ్డి మైలారం సర్పంచ్ మషన్నపై దాడికి పాల్పడడంపై బుధవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ప్రజాసంఘాల నాయకులు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి కోడేరు ఎస్సై శేఖర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ విషయంలో అదే గ్రామానికి చెందిన వ్యక్తులతో కలిసి సర్పంచ్ మషన్న పోలీస్ స్టేషన్ దగ్గరికి వెళ్తే అమానుషంగా కోడేరు ఎస్సై సర్పంచ్‌పై చేయి చేసుకోవడం దుర్మార్గమైన చర్య అని ఇట్టి విషయాన్ని సామాజికంగా ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. కార్యక్రమంలో దళిత బహుజన నాయకులు మీసాల రాము, ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాదగిరి, బచ్చలకూర బాలరాజు, కో-ఆప్షన్ మెంబర్ అబ్దుల్ కరీం, రాజమౌళి, మిద్దె కృష్ణయ్య, పూలే అంబేద్కర్ జాతర కమిటీ మండల అధ్యక్షుడు మిద్దె రామకృష్ణ, నాయకులు దర్గా స్వామి, ఆది సోమనాథ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శాంతయ్య, ఆది కొమ్ము దానయ్య, హై స్కూల్ చైర్మన్ శేఖర్, గుట్ట ఉస్మాన్, యాపచెట్టు లాలు, మిద్దె రాజు పాల్గొన్నారు.

'వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే'

బల్మూరు : రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని కార్యకర్తలు, నాయకులు అందరం కలిసికట్టుగా పనిచేసి పార్టీ గెలుపు కోసం కృషి చేద్దామని డీసీసీ అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. మండలంలోని గోదల్ గ్రామంలో మండల విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమానికి మండ లంలోని ముఖ్య కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

'ఎన్నికల కోసమే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం'

అచ్చంపేట : రాష్ట్రంలో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మళ్ళీ అధికారం కోసమే ఆరాటపడుతూ కేసీఆర్ ఆర్టీసీ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేస్తున్నామని ప్రకటించిందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నరసయ్య యాదవ్ అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఆర్టీసీ సంస్థ ఆస్తులపైన ముఖ్యమంత్రి కన్ను పడిందన్నారు. ఆర్టీసీ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకే కేసీఆర్ కుట్ర చేస్తున్నారని ఆరోపించారు.

'లక్ష రూపాయల రుణమాఫీ చేయాలి'

కందనూలు : రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ చేయాలని బుధవారం తెలంగాణ రైతు సంఘం నాగర్‌కర్నూల్ జిల్లా కమిటీ సమావేశానికి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ హాజరై అయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో లక్ష రూపాయల రుణమాఫీ చేస్తానని ఇప్పటికి నెరవేర్చలేదని రైతుల కు పెట్టుబడి పెరిగిపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా రైతులకు లక్ష రూపాయలు చేయాలని, 7, 8 జిల్లాలో వర్షాలు అధికంగా కురుసాయని తెలిపారు. వరి, పత్తి, మొక్కజొన్న లాంటి పంటలు, కూరగాయల పంటలకు నష్టం వాటిల్లిందన్నారు. వరద బాధితులను ఆర్థి కంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వర్షాలకు ఆదివాసిగూడలో నిలువ నీడ లేకుం డా పోయిందని, గింజలు సైతం వరద నీటిలో సర్వం కోల్పోయారన్నారు. జరి గిన నష్టాన్ని ప్రాథమికంగా అంచనా వేసేందుకు, కొంత సమయం పడుతుందని, దానితో సంబంధం లేకుండా జాతీయ విపత్తుల నిధుల నుంచి వెంటనే ఆదుకోవాలని కోరారు. సమావేశంలో



జిల్లా కార్యదర్శి ఎం.శ్రీనివాసులు, అధ్య క్షులు చిలుక బాలురెడ్డి, ఉపాధ్యక్షులు దేశనాయక్, సహాయ కార్యదర్శి నాగరాజు గౌడ్, కోశాధికారి శివశంకర్, వరప్రసాద్, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సమస్యాత్మక పోలింగ్ స్టేషన్‌లు గుర్తించాలి : కలెక్టర్



నవతెలంగాణ-కందనూలు

జిల్లాలో క్లిష్టమైన లేదా సమస్యాత్మక పోలింగ్ స్టేషన్‌లు ఏమైనా ఉంటే సూచించాలని కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ రెవెన్యూ, పోలీస్ అధికారులను ఆదేశించారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొ ని నాగర్‌కర్నూల్ జిల్లాలో క్లిష్టమైన లేదా సమస్యాత్మ క పోలింగ్ కేంద్రాలను గుర్తించడానికి బుధవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎస్పీ కే.మనోహర్, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ గత అసెంబ్లీ, పార్లమెంట్ లేదా లోకల్ బాడీ ఎన్నికల్లో ఏదైన పోలింగ్ కేంద్రంలో ఏమైనా గొడవలు గానీ, కుల మతపరమైన ఘర్షణ లు, ఓటు వేయడానికి ప్రభావం చూపే సంఘటన లు, ప్రజలు భయంతో ఓటు వేయడానికి ముందుకు రాలేని పరిస్థితులు ఏమైనా ఉన్నాయా, ఉంటే పూర్తి సమాచారంతో నివేదిక ఇవ్వాల్సిందిగా తెలిపారు. జిల్లాలో వల్నరబుల్ పోలింగ్ కేంద్రాలు ఏవి లేవని ఒక నిర్ధారణకు రాగా క్లిష్టమైన పోలింగ్ కేంద్రాలు కొన్ని ఉన్నాయని పోలీస్ అధికారులు తెలిపారు. స్పందించిన కలెక్టర్ అలాంటి క్లిష్టమైన పోలింగ్ కేంద్రాలు జిల్లాలో ఎన్ని ఉన్నాయో ఎక్కడెక్కడ ఉన్నా యో నివేదిక రూపంలో ఇవ్వాలని సూచించారు. పోలీస్ అధికారులు, ఆర్డీవోలు సమన్వయంతో జాబితా ఇవ్వాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ కే.మనో హర్, అదనపు కలెక్టర్ లోకల్ బడి కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ రెవెన్యూ కే.సీతారామారావు, ఆర్డీవోలు, సీఐలు, సబ్ ఇన్‌స్పెక్టర్‌లు పాల్గొన్నారు.

నూతన ఆవిష్కరణలు నమోదుకు ఆగస్టు 5 చివరి తేదీ..

ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో నూతన ఆవిష్కరణలు నమోదు చేసుకోడానికి ఆగస్టు 5వ తేది వరకు అవకాశం కల్పిస్తున్నట్లు కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ బుధవారం ప్రకటనలో తెలిపారు. దైనందిన జీవితంలో మనం ఎదుర్కొనే సమస్యలను నూతన చిట్కాలతో సులువుగా చేయగలిగే ప్రతిదీ ఆవిష్కరణగా భావిస్తుందన్నారు. అలాంటి నూతన ఆవిష్కరణలు వ్యవసాయ రంగంలో, గ్రామస్థాయిలో అనేకం జరుగు తుంటాయని, వాటిని ఇంటింటా ఇన్నోవెటర్ అనే కార్యక్రమానికి పంపించేందుకు 9100678543 అనే వాట్సప్ నెంబరు పంపించాలని సూచించారు. ఆవిష్కరణలను హైదరాబాద్‌లోని సాంకేతిక (ఐ.టీ.) శాఖకు పంపిస్తామన్నారు. ఎంపికైన ఉత్తమమైన ఆవిష్కరణలను ఆగస్టు 15న జరిగే స్వాతంత్ర్య దినోత్సవంలో పరేడ్ గ్రౌండ్‌లో ఒక స్టాల్ పెట్టీ ఆవిష్కరణను ప్రదర్శిస్తారన్నారు. అందువల్ల ప్రతి గ్రామంలో గ్రామసభ ఏర్పాటు చేసి నూతన ఆవిష్కరణలపై చర్చించడం, ఆవిష్కరణ ప్రదర్శించడం, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామస్థాయిలో జరిగే నూతన ఆవిష్కరణలను ఇంటింటా ఇన్నోవేటర్‌లో నమోదు చేయించేందుకు యువత చొరవ తీసుకోవాలని తెలిపారు.

ఆల్బెండజోల్ 400 ఎంజీ మాత్రలు : కలెక్టర్

కందనూలు : నులిపురుగుల నిర్మూలణ కార్యక్రమాన్ని స్థానిక జిల్లా పరిషత్ బాలి కల పాఠశాల నాగర్‌కర్నూల్‌లో కలెక్టర్ ఉదయ్‌కు మార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధా కర్ లాల్ విద్యార్థులకు ఆల్బెండజోల్ 400ఎంజీ మాత్రలు వేసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా మొత్తం 2,07,836 మంది 1-19ఏళ్ల అంగన్వాడీ, పాఠశాల, కళాశాల విద్యార్థులకు వేస్తారన్నారు. ఆల్బెండజోల్ 400ఎంజి మాత్రలు 2లక్షల 60వేలు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపిణీ చేస్తారన్నారు. కార్యక్రమంలో 265మంది ఏఎన్ఎంలను, 1053 మంది అంగ న్వాడి టీచర్లను, 876మం ది ఆశలను వినియోగిం చుకొని నేడు ఆల్బెండజోల్ మాత్రలను విద్యార్థులందరికీ భోజనం తర్వాత మింగిస్తారన్నారు. అదే విధంగా అనివార్య కారణా ల వలన వేసుకోని వారికి ఈ నెల 10న పూర్తిగా నూటికి నూరుశాతం వేసుకునే విధంగా చూస్తార న్నారు. ఈ కార్యక్రమంలో 825 ప్రభుత్వ పాఠశాలలు 13ఎయిడెడ్ పాఠశాలలు 157ప్రైవేట్ పాఠశాలలు, ప్రభుత్వ కేజీబీవీ, జూనియర్ కళాశా లలో విద్యార్థులందరికీ 1-19ఏళ్ల వారందరికీ ఆల్బెండజోల్ మాత్రలను వినియోగిస్తారన్నారు. కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవల్సిందిగా వారు కోరారు.

స్కూల్ స్వీపర్ల అర్ధనగ్న ప్రదర్శన

కందనూలు: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా పరిషత్, మండల పరిషత్ స్కూల్లో పనిచేస్తున్న స్వీపర్లు దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారని వారికి వెంటనే ఉద్యోగ భద్రత కల్పించి వేతనాలు పెంచాలని తెలంగాణ స్కూలు స్వీపర్ల సంఘం ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అర్ధనగ్నంగా నిరసన చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్య దర్శి ఆర్.శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా



160మంది స్కూల్ స్వీపర్లు కేవలం రూ.1623 వేతనంతో బ్రతుకు సాగిస్తున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ స్కూల్ స్వీపర్లకు ఉద్యోగ భద్రత కల్పించి, పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని కనీస వేతనం రూ.26వేల చెల్లించాలని చనిపోయిన ఉద్యోగి స్థానంలో వారసుల ఉద్యోగాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేటి నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాలలో స్కూల్ స్వీపర్ల సమస్యలపై చర్చించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో స్వీపర్ల సంఘం జిల్లా అధ్యక్షులు యాదగిరి గౌడ్, వెంకటయ్య గౌడ్, అర్జున్, మామదల్లి రామస్వామి, నారాయణ గౌడ్, వెంకటయ్య గౌడ్, నారాయణ, నిరంజన్, పుల్లయ్య జయమ్మ, ఈశ్వరమ్మ, రామేశ్వరమ్మ పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టళ్లను అభివృద్ధి చేయాలి : ఎస్ఎఫ్ఐ

కొల్లాపూర్ : కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సమరభేరి సైకిల్ యాత్రను ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రజనీకాంత్ ప్రారంభించి, మాట్లాడారు. సంక్షేమ హాస్టల్లో అనేక సమస్యలతో సతమతమవుతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత 4నెలల క్రితం సంక్షేమ గురుకుల హాస్టల్‌కు పెంచిన మెజార్జీలు 15రోజుల క్రిందట అమలు చేస్తున్నామని ఆర్భాటంగా ప్రకటించినా, ఇప్పటివరకు జీవో కాపీ ఇవ్వకుండా ఏ విధంగా విద్యార్థులకు పౌష్టికాహారమైన భోజనం అందిస్తారని మండిపడ్డారు. తక్షణమే అనుగుణంగా 2500మెస్ చార్జీలు పెంచి సంక్షేమ హాస్టల్స్, గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలన్నారు. చాలావరకు జిల్లా వ్యాప్తంగా శిథిలావస్థ గదుల్లో విద్యార్థులు చదువుకుంటున్న కనీసం ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేస్తున్నామని చెప్పి మన ఊరు మనబడి కార్యక్రమం ప్రవేశపెట్టి కనీసం పాఠశాలలో ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్న విద్యార్థి సంఘాలను పాఠశాలలకు అనుమతి లేదని ప్రకటించడం హేయమైన చర్య అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి దూర ప్రాంతం విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. అదేవిధంగా నాగర్‌కర్నూల్



జిల్లా వ్యాప్తంగా ఉన్న 20 మండలాలలో రెగ్యులర్ ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమాలకు పురిటిగడ్డ కొల్లాపూర్ పట్టణం నుండి విద్యార్థి సమరభేరి సైకిల్ యాత్ర ఏడు రోజులు 500కిలో మీటర్లు యాత్ర నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో భారీ బహిరంగ సభ జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శివవర్మ, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎండి.సయ్యద్, ఎం.తారాసింగ్, జిల్లా ఉపాధ్యక్షులు కార్తీక్, రామ కృష్ణ, జిల్లా నాయకులు పాల్గొన్నారు

తల్లిపాలతో బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం

తెలకపల్లి : తల్లిపాలతో నవజాత శిశువు(బిడ్డ)కు సంపూర్ణ ఆరోగ్యంతో పాటు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని ప్రతితల్లి పుట్టిన బిడ్డకు ముర్రుపాలను ఇవ్వాల ని సీడీపీఓ సంగీత అన్నారు. బుధవారం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని పెద్దూరు గ్రామంలోని అంగన్వాడి సెంటర్ సెంటర్లో ఏర్పా టు చేసిన తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొని మాట్లాడారు. తల్లులకు పలు ఆరోగ్య నియమాలను తెలిపారు. ప్రభుత్వం తల్లి బిడ్డ ఆరోగ్యం కోసం ఎన్నో రకాల న్యూట్రిషన్ కిట్స్ సంపూర్ణ ఆరోగ్యం కోసం బాలామృతం, గుడ్లు, పప్పు అన్నం లాంటి పౌష్టిక ఆహారాన్ని అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఎదగాలన్నారు. ఐసీడీఎస్ సూపర్వైజర్ కే.పద్మ మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం వలన తల్లికి బిడ్డకు చాలా ఉపయోగాలు ఉన్నాయన్నారు. బిడ్డ తాగడం వలన ఆరోగ్యంగా బలంగా అవుతారని అట్లాగే తల్లిపాలు ఇవ్వడం వలన బిడ్డకు బిడ్డకు ఎడమ ఉంటుందన్నారు. బ్రెస్ట్ క్యాన్సర్ లాంటివి రావని తల్లులు ఊబకాయంతో ఉండరని తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ పసియుద్దీన్, అంగన్వాడి టీచర్లు విజయమ్మ, లక్ష్మీకాంతమ్మ గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.



బల్మూరు : తల్లిపాలే బిడ్డకు ఆరోగ్యమని బల్మూరు గ్రామ సర్పంచ్ శివశంకర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని వివిధ అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమం లో ఐసీడీఎస్ సూపర్వైజర్ భారతి, పోషణ అభియాన్ బ్లాక్ కో-ఆర్డినేటర్ పార్వతి, ఏఎన్ఎం సీత, అంగన్వాడి టీచర్స్ జయప్రద, శ్రీదేవి, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

ఛలో అసెంబ్లీ ముట్టడిస్తాం : సీఐటీయూ



కందనూలు : జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించ కుంటే ఛలో అసెంబ్లీ ముట్టడిస్తా మని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవ ధిక సమ్మె బుధవారం 28వ రోజు ఉరేసుకొని కార్మికుల నిరసన చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ రాము, కాసిం, కురుమయ్య, వెంకటయ్య, తిరుపతయ్య, వెంకటయ్య, బాలయ్య, కృష్ణమ్మ, భారతమ్మ, కృష్ణమ్మ, లీలమ్మ పాల్గొన్నారు

తెలకపల్లి : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని నాగర్‌కర్నూల్ జిల్లా గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మ మహేష్ అన్నారు. మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో గ్రామపంచాయతి కార్మికు లు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం 28వ రోజు మోకాళ్లపై కూర్చుని దండాలు పెడుతూ వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జీపీ కార్మికుల సంఘం మండల అధ్యక్షులు సైదు లు, ఉపాధ్యక్షులు వీరస్వామి, రామకృష్ణ, బాలయ్య, వెంకటయ్య, పార్వతమ్మ పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : తాము 28రోజులుగా నిరవధిక సమ్మెను చేస్తుంటే ప్రభుత్వం కానీ అధికారులు కానీ పట్టించుకోవడంలేదని పైగా కూలీలను చేత రోడ్లను ఉడిపించడం చూసి పెద్దకొత్తపల్లి మండలలోని గ్రామపంచాయతీ కార్మికులు సమ్మెలో నుంచి వెళ్లి గ్రామపంచా యతీ ట్రాక్టర్‌కు అడ్డంగా పండుకొని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం రోడ్డుపైకి వెళ్లి రోడ్డుపై ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో మండల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఇంద్రకంటి బాలస్వామి, మండల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి చంద్రయ్య, ఉపాధ్యక్షుడు సిద్ధయ్య, మల్లేష్, మదిలేటి, ఆనంద్, సాతాపూర్ లక్ష్మయ్య, మహేష్, రవి, రాఘవేందర్, వాటర్ మల్లయ్య వెంకటయ్య, కాసిం, సిద్ధిరాములు, నిరంజనమ్మ, చేన్నమ్మ, ఎల్లమ్మ, గౌరమ్మ, రేణుక, రాజు, బాలమ్మ, ఉదయకుమార్, గోవిందమ్మ, హంస, నాగేంద్రమ్మ, జంబులు, గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

బల్మూరు : గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె బుధవారం నాటికి 28వ రోజుకు చేరుకున్నది. కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీల కార్మికులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ : కొల్లాపూర్ మండల కేంద్రం లో గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె 28వ రోజు చేరుకుంది. అందులో భాగంగా కొల్లాపూర్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు ర్యాలీగా పెళ్లి స్థానిక ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మన జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేష్ కొల్లాపూర్ మండల ప్రధాన కార్యదర్శి జిలకర కురుమయ్య, కార్మికు లు బాలస్వామి, పరమేష్, బాలరాజ్, రమేష్, ఆశన్న, వెంకటేష్, నరసింహ, చంద్రమ్మ, సాయమ్మ, ఎల్లమ్మ, జీపీ కార్మికులు పాల్గొన్నారు.

కోడేరు : మండల కేంద్రంలో 28వ రోజు సమ్మెలో భాగంగా తెలుగుదేశం పార్టీ కొల్లాపూ ర్ ఇన్చార్జి డాక్టర్ పగిడాల శ్రీనివాసులు గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపా రు. అనంతరం పారిశుధ్య కార్మికులు తెలుగు దేశం పార్టీ కొల్లాపూర్ ఇంచార్జ్ పగిడాల శ్రీనివాసులకు వినతిపత్రం అందజేశారు.

వంగూర్ : మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా నాయకులు బండపల్లి శివరాములు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జనార్దన్, బాల నారాయణ లక్ష్మయ్య, రేణుక, రాఘవేందర్ పాల్గొన్నారు.

ఊరుకొండ : మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గత 28 రోజులుగా కొనసాగిస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా గ్రామపంచాయతీ కార్మికులందరూ కళ్ళు మూసుకొని వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలోగ్రామపం చాయతీ యూనియన్ మండల అధ్యక్షుడు పరశురామ్, గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

అక్రమ పట్టా రిజిస్ట్రేషన్‌పై విచారణ జరపాలి

అచ్చంపేట : పట్టణంలోని సర్వేనెంబర్ 151లో పీర్ల మాన్యం వక్ఫ్ బోర్డుకు సంబంధిం చిన భూమినీ అచ్చంపేట తహసీల్దార్ ఇతరులకు అక్రమంగా పట్టా చేశారని సోమవారం ప్రజావాణిలో ఖలీల్ అహ్మద్ ఫిర్యాదు చేశామని తెలిపారు. తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం సమాచార హక్కు చట్టం కింద విచార ణ చేసి చర్యలు తీసుకోవాలన్నారు. సర్వే నెంబరు 151లో హరీశ్వర్, శైలజ, నీరజల పేర్ల మీద ఏ విధంగా పట్ట రిజిస్ట్రేషన్ చేశారో పూర్తి వివరాలు వెల్లడించాలన్నారు. 1954-55 కాస్ర్త పహానిలో కూడా పీర్ల ఇనాం భూమి మోహిబ్ బీ పేరు మీద భూమి ఉన్నట్లు రికార్డులు చెబుతున్నాయన్నారు. కానీ అచ్చం పేట తహసీల్దార్ ఎలాంటి సమాచారం, నోటీసులు ఇవ్వకుండా 2ఎకరాల 20 గుంటల భూమిని అక్రమంగా పట్టా చేసినట్లు వారు ఆరోపించారు. పీర్ల ఇనాం భూమిని అక్రమంగా పట్టా చేసిన విధానంపై విచారణ చేసి సంబంధిత తహసీల్దార్ పైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా డి.వెంకటయ్య, ఎన్. వెంకటయ్య

తిమ్మాజిపేట : తెలంగాణ ముదిరాజ్ మహాసభ నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులుగా దోమ వెంకటయ్య బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హైదరాబాదులోని మినిస్టర్ కోటర్స్ లో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బండ ప్రకాష్ వారికి నియామక పత్రాన్ని అందజేశారు.

వెల్దండ : నాగర్ కర్నూల్ జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడిగా వెల్దండ మండల పరిధిలోని చెరుకూర్ గ్రామానికి చెందిన నూకం వెంకయ్య నియమితులయ్యారు. ఈ మేరకు హైదరాబాద్ మినిస్టర్ క్వార్టస్ లో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ బుధవారం నూకం వెంకటయ్యకు జిల్లా అధ్యక్షులు గా నియమిస్తూ నియామక పత్రం అందజేశారు.

గణిత అధ్యాపకుడికి డాక్టరేట్

బల్మూరు : మండలంలోని శ్రీ ఉమా మహేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణిత అధ్యాపకులుగా పనిచేస్తున్న కాగితాల అశోక్ కుమార్ కు డాక్టర్ ఎత్తు వచ్చిన సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ రామచంద్రం మరియు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

ఆర్థిక సహాయం అందజేత

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని చంద్రబండ తండాలో పీర్ల సావిడి నిర్మాణానికి 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేస్తానని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి హామీ ఇచ్చారని చంద్రబండ తండా సర్పంచ్ రామ్ లాల్ నాయక్ తెలిపారు. బుధవారం చంద్రబండ తండా సర్పంచ్ రామ్ లాల్ నాయక్ తో సహ గ్రామస్తులు కొల్లాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంపస్ కు వెళ్లి పీర్ల సావిడి నిర్మాణం కోసం ఆర్థిక సహాయం ఇవ్వాలని కోరగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి 10 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని హామీ ఇచ్చారు. సర్పంచ్ వెంట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గణేష్ రావు, ఎంపీటిసి అమృత్ నాయక్, మేకల చంద్రయ్య యాదవ్, ఉప సర్పంచ్ శ్రీధర్ రావు, హనుమంత్ నాయక్, హరియ, భాష, కిషన్ తదితరులు ఉన్నారు.

ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ కు స్థలం కేటాయించాలని వినతి

నవతెలంగాణ-కల్వకుర్తి

వీడియో, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ భవన నిర్మాణానికి ప్రభుత్వ స్థలం కేటాయించాలని స్థానిక ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కు బుధవారం అసోసియేషన్ నాయకులు వినతి పత్రం అందజేశారు. సీనియర్ నాయకులు మోయిన్ ఖాన్, వెంకట్, పురుషోత్తం తదితరులు ఎమ్మెల్యేని కలిసి వినపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్ పాల్గొన్నారు.

తాలూక కమిటీ సభ్యుల సన్మానం

నవతెలంగాణ-వెల్దండ

మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో బుధవారం నూతనంగా గౌడ సంఘం తాలూకా కమిటీకి ఎన్నికైన గౌడ సంఘం తాలూకా ఉపాధ్యక్షుడు టి నాగరాజు గౌడ్, మట్టమదన్ గౌడ్, కార్యదర్శులు కొమ్ముగోని చెన్నయ్య గౌడ్, రౌతు కృష్ణయ్య గౌడ్, సభ్యులు బూర పెద్ద వెంకటయ్య గౌడ్, బోయిన్ పల్లి ఆంజనేయులు గౌడ్, మట్ట పాల శ్రీను గౌడ్, తాలూకా యూత్ ఉపాధ్యక్షుడు మట్ట విష్ణు గౌడ్, యూత్ కార్యదర్శులు బోయిన్పల్లి సాయి కృష్ణ గౌడ్, గోదా కోటేశ్వర్ గౌడ్, కేశమోని జంగయ్య గౌడ్, మట్ట సాయిబాబు గౌడ్, కుప్పగండ్ల రమేష్ గౌడ్ లను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్, నిరంజన్ గౌడ్, గణపతి గౌడ్, ఆంచ కృష్ణ గౌడ్,మట్ట కృష్ణ గౌడ్, అంజనేయులు గౌడ్ , మధు గౌడ్ , నాగరాజు గౌడ్, రాజు గౌడ్, కొమురయ్య గౌడ్ , భరత్ గౌడ్, కుప్పగండ్ల, చెరుకూరు పోతేపల్లి గ్రామాల గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

అప్పాపూర్ చెంచుపెంటలో ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-అచ్చంపేట

నల్లమల్ల ప్రాంతంలోని అప్పాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆదివాసి జాగృతి డెవలప్మెంట్ ఫౌండేషన్ చైర్మన్ చింతల భాస్కర్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయనతో మాట్లాడారు. అటవీ ప్రాంతంలోని ఆగర్ల పెంటలో గత రెండు రోజుల క్రితం ఈశ్వరి 3 సంవత్సరాలు చిన్నారి పాము కాటుకు అయింది. 30 కి.మీ. ల దూరంలో మన్ననూర్ తరలించగా వైద్యం అందక మార్గ మధ్యలో మృతి చెందిందనట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అప్పాపూర్ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సరైన సమయంలో వైద్యం అందిస్తే పాప బతికేదని తెలిపారు. అప్పాపురం చెంచుపెంటలో గత 20 ఏళ్ల క్రితం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉండేది. నక్సలైట్లకు వైద్యం అందిస్తున్నారని నేపథ్యంతో వటవర్లపల్లికి మార్చడం జరిగిందని ..దీని ద్వారా అటవీ ప్రాంతంలో చులకు వైద్యం అందక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

మద్యం గోదాంలో శ్రమదానం

తిమ్మాజిపేట : మండల కేంద్రంలో ఉన్న మద్యం గోదాంలో డిపో ఇంచార్జ్ మేనేజర్ లచ్చయ్య ఆధ్వర్యంలో బుధవారం హమాలి కార్మికులు శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ వాసే సూపర్వైజర్ శివకుమార్ హమాలీ కార్మికులు గురువు నాగయ్య పేదిరెడ్డి రవి వినయ్ యాదయ్య రవీందర్ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

డైల్ యువర్ చైర్మెన్‌లో సమస్యలు పరిష్కారం

అచ్చంపేట : మున్సిపాలిటీలో ప్రతి బుధవారం నిర్వహించే డయల్ యువర్ చైర్మన్ కార్యక్రమంలో భాగంగా ఫోన్లో తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని మునిసిపల్ చైర్మన్ నరసింహ గౌడ్ అన్నారు బుధవారం మున్సిపాలిటీలో చైర్మన్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పలు కాలనీలలో ప్రజలు సమస్యల పైన ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు. 3,9,18, వార్డుల నుండి పారిశుధ్య నిర్వహణ మిషన్ భగీరథ నల్ల కనెక్షన్ నిమిత్తం 8 పిర్యాదులు ఫోన్ ద్వారా ఫిర్యాదులు చేశారు. కార్యక్రమంలో కమిషనర్ శ్రీహరి రాజు, మేనేజర్ అనిత, కౌన్సిలర్ గౌరీ శంకర్ పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరి

పెద్దకొత్తపల్లి : పశువుల్లో వచ్చే గాలికొంటూ వ్యాధి నిరోధక టీకాలను పశువులకు తప్పనిసరిగా వేయించాలని పశు వైద్యాధికారి డాక్టర్ మధు అన్నారు. బుధవారం మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామంలో వర్షం వైద్య శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో 318 ఆవులకు 136 గేదెలకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది డాక్టర్ అశ్విని, కాంపౌండర్ శైలజ, వెంకటేష్, కరుణాకర్ రెడ్డి, వేమారెడ్డి, పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కులందజేత

కొల్లాపూర్ : ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి బుధవారం కొల్లాపూర్ నియోజకవర్గం కొల్లాపూర్, పెద్దకొత్తపల్లి, కోడేర్, పెంట్లవెల్లి మండలాలకు చెందిన 135మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధికారులు, బీఆర్ఎస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నారాయణపేట
గద్వాల

గురువారం 3 ఆగస్టు 2023

ప్రజా సంక్షేమమే ధ్యేయం : ఎమ్మెల్యే



జోగులాంబ గద్వాల : ప్రజల సంక్షేమమే ధ్యేయం అని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. బుధవారం గద్వాల జిల్లా కేంద్రం మున్సిపాలిటీ కార్యాలయం ఎదురుగా గద్వాలకు నియామకమైన 108,102 అంబు లెన్స్ లను ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ సహకారంతో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజల సౌకర్యార్థం అంబులెన్స్ నుకేటాయించడం జరిగిందని పేర్కొన్నారు.ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రిలో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పల్లె దఖానాలు ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందుబాటులో తీసుకొచ్చిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీఎస్. కేశవ్, ఎంపీపీ రాజారెడ్డి , జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్స్ నాగిరెడ్డి నరహరి గౌడ్, శ్రీను, దౌలు, మహేష్ , మల్దకల్ మండలం రైతు బంధు సమితి అధ్య క్షుడు మధుసూదన్ రెడ్డి, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, ప్రధాన కార్యదర్శి సాయి శ్యామ్ రెడ్డి , ఉపాధ్యక్షుడు ధర్మ నాయుడు, బీఆర్ఎస్ నాయ కులు సీతారాం రెడ్డి, షుకర్, జనార్దన్‌రెడ్డి, రామకృష్ణ శెట్టి, సుధాకర్, భగీరథ వంశీ, కమ్మరి రాము, కురుమన్న తదితరులు పాల్గొన్నారు.

దశాబ్దాల కల నెరవేర్చిన సీఎం ..

ఆర్టీసీ కార్మికుల దశాబ్దాల కల సీఎం కేసీఆర్ నెరవేర్చారని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. బుధవారం గద్వాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆర్టీసీ యూనియన్ కార్మికుల ఆత్మీయ ఆధ్వ ర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బీ.ఎస్. కేశవ్ హాజరై మాట్లాడారు. గద్వాల నియోజ కవర్గంలో 450మంది ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగులుగా అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. సీఎం కేసీఆర్ , మంత్రులు కేటీఆర్, హరీష్ రావులకు గద్వాల నియోజకవర్గ ప్రజల, ఆర్టీసీ కార్మికుల తరపున ధన్యవా దాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, ఎంపీపీ రాజారెడ్డి, జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ తిమ్మారెడ్డి , మల్దకల్ మండలం రైతు బంధు సమితి అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్ నాగిరెడ్డి, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, ఉపాధ్యక్షు డు ధర్మ నాయుడు, బీఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, సతీష్, షుకర్, జనార్దన్‌రెడ్డి, రామకృష్ణ శెట్టి, భగీరథ వంశీ కురుమన్న, మోబిన్, చిన్న, నాయకులు, ఆర్టీసీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి ..

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని బుధవారం హోంగార్డ్స్ మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలోని హోంగార్డ్ లను పర్మినెంట్ చేయాలని, ఆరోగ్యభద్రత కార్డులు అందజేయాలని, ఉద్యోగ భద్రత తదితర సమస్యలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరారు.

పాఠశాల ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ

గట్టు : మండలంలోని చాగదోణ గ్రామపంచాయతీ హ్యాబిటేషన్ అయినా కొత్తపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రహరీ నిర్మాణానికి ఎంపీపీ విజయ్ కుమార్ బుధవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూప్రహరీ నిర్మాణానికి ఎమ్మెల్యే ఎస్ డీ ఎఫ్ నిధుల నుంచి రూ.10 లక్షలను కేటాయించారని తెలిపారు.అక్షరాస్యతలో వెనుకబడిన గట్టు మండలం అభివృద్ధికి ఎమ్మెల్యే ఎల్లవేళలా కృషి చేస్తారని అన్నారు. ప్రహరీ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని గుత్తేదారుని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవీందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ బుడ్డప్ప , కొత్తపల్లి గ్రామవార్డు సభ్యులు మల్లేష్, బీఆర్ఎస్ నాయకులు శివప్ప, నర్సిములు,నాగేష్,మల్లేష్, రమేష్ , రవిచంద్ర , నాగరాజు తదితరులు పాల్గొన్నారు

కంపెనీ యాజమాన్యంపై ..
కేసు నమోదు చేయాలి : ఎస్. లక్ష్మయ్య



మరికల్ : కంపెనీ యాజమాన్యంపై కేసు నమోదు చేయాలని కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి నాయకుడు ఎస్. లక్ష్మయ్య డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని చిత్తనూరు ఇథనాల్ కంపెనీ రద్దు చేయాలని కంపెనీ ఎదురుగా ఎక్లాస్పూర్ గేటు దగ్గర జరుగుతున్న నిరవధిక రిలే 33వ రోజు ధర్నాను కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి నాయకుడు ఎస్. లక్ష్మయ్య ప్రారంభించి మాట్లాడారు. జీరో లిక్విడ్ డిఛార్జ్ అని కంపెనీ యజమానులు చెప్పడం ఒట్టి బూటకం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ విషపు నీరు ఊకచెట్టువాగు, రామన్‌పాడ్ డ్యామ్, కోయిల్ సాగర్ జలాలను కలుషితం చేస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు.మన్యవాగులో వ్యర్థాలను విడుస్తున్న కంపెనీ యజమానిపై కేసు నమోదు చేయాలన్నారు.ఇథనాల్ కంపెనీ రద్దుకోసం జరుగుతున్న పోరాటంలో ప్రతీ ఒక్కరూ కలిసి రావాలని కోరారు. కార్యక్రమంలో మధు, బండారి నరేందర్, బండారి వెంకటయ్య, దా సరి లక్ష్మ్మ ,ఉత్సవాల నాగమ్మ , బోయ పద్మమ్మ ,లంకల లక్ష్మయ్య , లంకాల మణెమ్మ, కలవాల నరసమ్మ , మెట్ల జయమ్మ , పట్టిసీనమ్మ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీని కలిసిన అభిమానులు

ఉండవల్లి: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డిని అలంపూర్ నియోజకవర్గ అభిమానులు బుధవారం హైదరాబాదులో కలిసి సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. దక్షిణ కాశీగా పేరు పొందిన దేవాలయాలలో భక్తులకు అన్నదాన సత్రం లేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం పరంగా సత్రానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధుల సమస్యలు వంటి వాటిపై సర్పంచుల సంఘం అధ్యక్షులు ఆత్మలింగారెడ్డి విన్నవించారు. గ్రామ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చల్లా అభిమానులు భీమేశ్వర్ రెడ్డి , మారం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు న్యాయం చేయాలి

ఉండవల్లి : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇల్లు కూలిన బాధిత కుటుంబానికి న్యాయంచేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు రాజు, మద్దిలేటి కోరారు. మండలంలో తక్క షీలా గ్రామంలో లక్ష్మిదేవి, వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు ప్రమాదం నుంచి బయటపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న వారు బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలెక్టర్ చొరవ తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు వెంకటేశ్వర్ , రాఘవేంద్ర యాదవ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడికి ఘన నివాళి

గట్టు : మండలంలోని మాచర్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు జంగిటి రమేష్ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మెహన్ రెడ్డి వారి స్వగృహం చేరుకుని ఆయన పార్థీవ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంబడి ఎంపీపీ విజయ్, మండల అధ్యక్షుడు రామకృష్ణరెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు హనుమంతు నాయుడు, సర్పంచ్ సిద్ధిరామప్ప, బీఆర్ఎస్ నాయకులుచ, అంగడి బసవరాజ్, రాము, నీలకంఠం, నర్సింహులు, ఆనంద్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ..

జాతీయ కాంగ్రెస్ పార్టీ వర్కర్ కమిటీ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు తుమ్మలపల్లి రవి నాయుడు జంగిటి రమేష్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వర్కర్ కమిటీ జోగులాంబ గద్వాల జిల్లా ఉపధ్యక్షుడు అక్బర్ అలీ, మనోహర్, రవి కుమార్‌రెడ్డి,రఘు, రాఘవేంద్ర, భీమేశ్, గండ్ల రవి కుమార్ , నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఈ నెలాఖరులోపు పనులు పూర్తి చేయాలి : ఎస్పీ



జోగులాంబ గద్వాల : ఈ నెలాఖరులోపు నిర్మాణ పనులు పూర్తిచేయాలనిఎస్పీ కె. సృజన పేర్కొన్నారు. బుధవారం నూతనంగా నిర్మిస్తున్న క్యాంప్ ఆఫీస్, ఎస్పీ రెసిడెన్సీ, సాయుధ దళ కార్యాలయాలను ఎస్పీ కె. సృజన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిర్మాణంలో ఉన్న క్యాంప్ ఆఫీస్, ఎస్పీ రెసిడెన్సీ, సాయుధ దళ కార్యాలయాలకు సంబంధించి మిగిలిన పనులను ఈ నెల చివరి వరకు పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంచాలని పోలీస్ హౌసింగ్ ఏఈని అదేశించారు. జిల్లా కేంద్రం లోని పీజేపీ క్యాంప్ నందు జిల్లా పోలీస్ కార్యాలయం వెనుక భాగంలో నూతనంగా నిర్మిస్తున్న క్యాంప్ ఆఫీస్, ఎస్పీ రెసిడెన్సీ, సాయుధ దళ కార్యాలయాలను సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. క్యాంప్ ఆఫీస్ కు, రెసిడెన్సీకు వేసే రోడ్డు ప్రదేశాన్ని , గార్డ్ రూమ్ నిర్మించే ప్రదేశాలను , పరేడ్ గ్రౌండ్ లో నిర్మిస్తున్న శాశ్వత స్టేజి నిర్మాణ పనులను పరిశీలించారు. ఇంకా పూర్తి చేయాల్సిన పనులు, తదితర వివరాలను పోలీస్ హౌసింగ్ ఏఈ అనిల్ ఎస్పీకి వివరించారు. ఎస్పీ వెంబడి అదనపు ఎస్పీ ఎన్. రవి, సాయుధ దళ డీఎస్పీ ఇమ్మానుయేల్, ఆర్. ఐ వెంకట్, కాంట్రాక్టర్ తదితరులు ఉన్నారు..

గ్రామాల అభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే

క్రిష్ణ : గ్రామాభివృద్ధే ధ్యేయంగా తనవంతు కృషి చేస్తున్నట్లు మక్తల్ నియోజకవర్గఎమ్మెల్యే చిట్టెం రామ్మోహ న్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ఖాన్ దొడ్డి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సర్పంచి జయలక్ష్మి తిప్పయ్యతో కలిసి భూమిపూజ నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకం నిధుల నుంచి జీపీ భవన నిర్మాణానికి రూ. 20 లక్షలతో నిర్మాణం చేయ నున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ గ్రామాలను అభివృద్ధి పథంలో చూడాలనే సంకల్పంతో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి గ్రామాలలో అభివృద్ధి పనులు చేపడుతున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రెసిడెంట్ విజయప్ప గౌడ, సర్పంచుల సంఘం అధ్యక్షులు వై శివప్ప, మండల ప్రధాన కార్యదర్శి మొనేష్, ఉప సర్పంచ్ అశోక్, బీఆర్ఎస్ నాయకులు తిప్పయ్య, సెక్రెటరీ నరసింహారెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



రెండో విడత గొర్రెల పంపిణీ ..

నర్వ : నారాయణపేట జిల్లా మక్తల్ నియోజక వర్గంలోని నర్వ మండల కేంద్రానికి చెందిన 24 మంది లబ్ధిదారులకు బుధవారం మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మో హన్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గొల్ల



కురుమల, యాదవులు కుటుంబాలకు ఆర్థిక అభివృద్ధికి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకం గొర్రెల పంపిణీ పథకం అన్నారు. శివ మల్లేశ్వర కురుమ సంఘానికి చెందిన 24 మంది లబ్ధిదా రులకు ఒక్కొక్కరికీ 21గొర్రెల చొప్పున పంపిణీ చేయడం జరిగిం దన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జయ రాములు, వైస్ ఎంపీపీ వీణావతి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ లక్ష్మణ్,రైతుబంధు మండల అధ్యక్షుడు చిన్నయ్య, జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్, మండల పశు వైద్యాధికారి డాక్టర్ అశోక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు కిరణ్ , ప్రకాశ్‌రెడ్డి, మండల నాయ కులు దండు అయ్యన్న, డాక్టర్ వెంకటేశ్వర్‌రావు, డీ.శంకర్,గడ్డం నరసింహ,లబ్ధిదారులు పాల్గొన్నారు.

అయిల్ ఫామ్ పంట దిగుబడి ప్రారంభం

- జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఎంఏ అక్బర్ అలీ



జోగులాంబ గద్వాల : ఆయిల్ పామ్ తోటల పెంపకానికి జోగుళాంబ గద్వాల జిల్లా పూర్తిగా అనువుగా ఉందని ఇందుకు నిదర్శనం మొదటి పంట దిగుబడియేనని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఎంఏ అక్బర్ అలీ అన్నారు. బుధ వారం మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన రైతు పౌల్ సుధాకర్ పొలంలో ఆయిల్ ఫామ్ గెలల కోతను పరిశీలించారు. మూడు సంవత్సరాల ఏడు నెలలకే ఒక్కో గెల 8 కేజీల నుంచి 95 కేజీల వరకు ఉండటం అయిల్ శాతం ఎక్కువగా ఉండటంతో ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఒక్కో మొక్క దగ్గర ఎన్ని గెలలు ఉన్నాయి. వాటి బరువు ఎంత ఉం దనేది తూకం వేసి నిర్ధారణ చేశారు. ఆ వెంటనే వాటిని భద్రాది కొత్తగూడెం దగ్గర ఉన్న అశ్వారావుపేట ఆయిల్ మిల్లుకు రవాణ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలోని 5.300 ఎకరాలలో ఆయిల్ ఫామ్ తోటల గెలలు వచ్చే నాటికి వీచుపల్లి దగ్గర ఆయిల్ మిల్లు ప్రారంభం అవుతుందని రైతులు ఎలాంటి ప్రయాస లేకుండానే బీచుపల్లి ఆయిల్మిల్లుకు గెలలు పంపించి మార్కెట్ చేసుకోవచ్చని వివరించారు. రైతు పౌల్ సుధాకర్ మాట్లాడుతూ ఇతర పంటల సాగులో పెట్టుబడితో పాటు రిస్క్ ఉంటుందన్నారు. తెలంగాణ ప్రభుత్వ ప్రోత్సాహం అద్భుతం అని వివరిం చారు. ఆయన వెంబడి ఉద్యానవన డివిజనల్ అధికారి శ్రీనివాచారి, అయిల్ ఫెడ్ డిప్యూటీ మేనేజర్ వెంకటేష్, జిల్లా కో ఆర్డినేటర్ చంద్రశేఖర్, గద్వాల మండల ఫీల్డ్ ఆఫీసర్ శశిధర్ ఉన్నారు.

వరద బాధితులకు సహకరించాలి

- సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు రాజు

ఉండవెల్లి : వరద బాధితులను ఆదుకునేందుకు వరద సహాయనిధికి సీపీఎం కమిటీ ఆధ్వర్యంలో గురువారం విరాళాలు సేకరిస్తున్నట్లు అందరూ సహకరించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు రాజు పేర్కొన్నారు. బుధవారం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ప్రజలు త్రీవంగా నష్టపోయారని, వరద బాధితుల సహాయం కోసం పార్టీ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించి వరద బాధితుల సహాయార్థం రాష్ట్ర కమిటీకి పంపడం జరుగుతుందని తెలిపారు. ఇందుకూ ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. మట్టిమిద్దెలు కూలిన బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నెల 4న పార్టీ జిల్లా కమిటీ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ , రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్వి రమణ విచ్చేస్తున్నారని తెలిపారు. జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ పోరాటాలకు రూపకల్పన చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఫీ, రాజు , పరశురాముడు , మదన్మోహన్ , అలిపిర తదితరులు పాల్గొన్నారు.





జూరాలకు పోటెత్తిన వరద

- 10 గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల

ధరూరు : జోగులంబ గద్వాల జిల్లాలోని ధరూర్ మండలంలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులో ఎగువ ప్రాంతం నుంచి జూరాల ప్రాజెక్టుకు వరదనీరు వచ్చి చేరుతుంది. ఎగువ ప్రాంతంలో ఆల్మట్టి నారాయణపూర్ నుంచి ప్రవహిస్తున్న తరుణంలో జూరాల కూడా బుధవారంవరద పోటెత్తింది. జూరాలకు ఎగువ ప్రాంతం నుంచి 75,000 క్యూసెక్కుల రాగా జూరాలలో 10 గేట్లు ఎత్తి గేట్ల ద్వారా 39 వేల క్యూసెక్కుల నీటిని గేట్ల ద్వారా వదులుతున్నట్లు పీజేపీ అధికారులు తెలిపారు. జూరాల జల విద్యుత్ కేంద్రం ద్వారా ఆరు యూనిట్లలో 38వేల క్యూసెక్కుల నీరును జల విద్యుత్ కేంద్రం ద్వారా వదులుతున్నామన్నారు. నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 1500 బీమా లెఫ్ట్ 2 750 , ప్యానల్ కాలువకు 700 క్యూసెక్కుల వదులుతున్నారు ఈ సందర్భంగా జూరాల జలాశయం నుంచి శ్రీశైలం డ్యామ్ కు దిగ ప్రాంతానికి ఒక్క 80 వేల క్యుసెక్కుల నీరును దిగువ ప్రాంతానికి వదులుతున్నట్లు అధికారులు తెలిపారు. ఇన్ ఫ్లో 75,700 క్యుసెక్కులు, ఔట్ ఫ్లో 80,296 క్యుసెక్కులు, పూర్తిస్థాయి నీటిమట్టం 1045 ఫీట్లు , ప్రస్తుత నీటిమట్టం :1041.273 ఫీట్లు , పూర్తి నీటి సామర్థ్యం 9.657 టీఎంసీలు , ప్రస్తుత నీటి నిల్వ 7.763 టీఎంసీలని అధికారులు తెలిపారు. ఎగువ, దిగువ, జూరాల నుంచి 6 యూనిట్స్ తో విద్యుత్ ఉత్పత్తి, ఎత్తి పోతల పథకాలకు నీటిని విడుదల చేశారు.

హైకోర్టు ఆదేశాలను అమలు చేయాలి

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు

అలంపూర్ :సెప్టెంబర్ 15లోగా ఎస్సీఎస్టీ కమిషన్‌కు చైర్మన్ , సభ్యులను నియమించాలని.. హైకోర్టు ఆదేశాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు డిమాండ్ చేశారు. బుధ వారం కేవీపీఎస్ కార్యాలయంలో కేవీపీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైకోర్టు ఆదేశాల మేరకు..ఎస్సీ,ఎస్టీ కమిషన్ నియమించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేయ డం పట్ల కేవీపీఎస్ జిల్లా కమిటీ హర్షం వ్యక్తం చేసింది. ప్రభుత్వం మూడేళ్లుగా దళిత, గిరిజనుల పట్ల వివక్ష పాటించిన తీరుకు హైకోర్టు ఆదేశాలే నిదర్శనం అన్నారు. కేవీపీఎస్ అనేక సామాజిక ప్రజా సంఘాలను కలుపుకొని సాగించిన ఉద్యమ ఫలి తంగా కమిషన్ ఏర్పడిందని పేర్కొన్నారు. ఇప్పటికైనా తక్షణమే ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు చైర్మన్, సభ్యు లను నియమించాలని డిమాండ్ చేశారు.సెప్టెంబర్



15లోపే నియమించాలని, లేనిచో దశలవారీగా ఆందోళనలు చేపడ్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ మండల అధ్యక్ష, కార్య దర్శులువెంకటస్వామి,నాగరాజు,అయ్యప్ప పాల్గొన్నారు.

కనీస వేతనాలు అమలు చేయాలి

అలంపూర్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఒంటి కాలిపై నిలబడి కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. ఈ



సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బీ. నరసింహ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు గత 26 రోజుల నుంచి నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకవడం లేదని, వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పైనే వుందని అన్నారు.ఈ కర్యక్ర మంలో జీపీ మండల అధ్యక్షుడు లాలన్న, శివానందు, మద్దిలేటి, ఎమేలమ్మ, లక్ష్మిదేవమ్మ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవలో ముందుండాలి



అలంపూర్ : సమాజ సేవలో యువత ముందుండాలని సమసమాజ సేవా ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి నాగరాజు, కోశాధికారి ఏమేలమ్మ అన్నారు. బుధవారం అలంపూరు పట్టణంలో ఉన్న ఎస్సీ బాయ్స్ హాస్టల్ విద్యార్థులకు సమసమాజ సేవా ట్రస్టు ఆధ్వ ర్యంలో హాస్టల్ వార్డెన్ సుజాతకు ఐదు ట్యూబ్ లైట్లను అందజేశారు. ప్రతి ఒక్కరూ సమాజంలో ఉన్న ఆర్థిక, సామాజిక అసమానతలను రూపుమాపడానికి ముందుండాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు డైరెక్టర్లు నందు, వెంకటరామయ్య శెట్టి, అబ్దుల్ హక్, వెంకటస్వామి, రాజు తదితరులు పాల్గొన్నారు.

విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిరసన

మరికల్ : విశ్వ హిందూ పరిషత్ పిలుపు మేరకు.. మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ చౌరస్తాలో బుధవారం మరికల్ మండల కేంద్రం లో విశ్వ హిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ప్లా కార్డులతో నిరసన తెలి పారు. భజరంగదళ్ మరికల్ మండల అధ్యక్షుడు కుమ్మరి రాజు మాట్లాడుతూ హిందూవులపై జిహాదీ ముకలు దాడి చేయడం అమానుషం అన్నారు. దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేనిచో జిల్లా వ్యాప్తంగా రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో భజరంగదళ్ పట్టణ అధ్యక్షులు కూసురు రవి, విశ్వహిందూ పరిషత్ పట్టణ అధ్యక్షులు గుండె నరేష్, కార్యవర్గ సభ్యులు అంజప్ప, చెన్నయ్య ,నాని, విశ్వహిందూ పరిషత్ ,భజరంగదళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

సర్వేచేసి సమాచారం సేకరించాలి

- డాక్టర్ సౌభాగ్య లక్ష్మి - ఎన్‌సీడీ రికార్డుల తనిఖీ

ఊట్కూర్ : సర్వే సరిగ్గా చేసి ఎంతమంది హై టెన్షన్ ఎంతమంది డయాబెటిక్ వారు ఉన్నారు సరైన సమాచారం సేకరించాలని పీఓ ఎన్‌సీడీ డాక్టర్ సౌభాగ్య లక్ష్మి అన్నారు. బుధవారం మండలంలోని పగిడిమర్రి గ్రామంలో ఎన్‌సీడీకి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రం, ఉపకేంద్రంలోతల్లిపాల వారోత్సవాలపై పిల్లలకు బాలామృతం ఏ విధంగా ఇవ్వాలో సూచించారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి విజయకుమార్ ఆరోగ్య పర్యవేక్షకులు నర్సిములు , ఎంపీటీసీ షహనాజ్ బేగం, ఆరోగ్య కార్యకర్త మంజుల, పంచాయతీ కార్యదర్శి నాగిరెడ్డి , అంగన్వాడీ టీచర్లు రేణుక, విజయలక్ష్మితో పాటు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

ఊట్కూర్ :మండలంలోని తిప్రాస్ పల్లి గ్రామంలోని అంగన్వాడీ సెంటర్‌లో బుధవారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ సుమంగళ మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యతపై వివరించారు. బాలామృతం తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక అంగన్వాడీ టీచర్ సునంద ,ఆశా వర్కర్లు , పిల్లల తల్లులు పాల్గొన్నారు.

మల్దకల్: మండలంలోని నాకొడదొడ్డి గ్రామంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాలలో సీడీపీఓ కమలాదేవి పాల్గొని మాట్లాడుతూ మల్దకల్ ప్రాజెక్ట్ లోని మల్దకల్ సెక్టార్ నాగర్ దొడ్డి 2 అంగన్వాడీ కేంద్రంలో తల్లులకు, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. అన్నప్రాసనం చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ , ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరాణి , అంగన్వాడీ టీచర్లు వన జాక్షి , గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయికి మాంటిస్సోరి విద్యార్థులు ఎంపిక

అలంపూర్ : పట్టణంలోని మాంటిస్సోరి పాఠశాల విద్యార్థులు అథ్లెటిక్స్‌లో రాష్ట్రస్థాయికి ఎంపిక య్యారు. జూలై 31 న జోగులాంబ గద్వాల జిల్లాలోని స్టేడియంలో జిల్లా స్థాయి అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యం నిర్వహించిన పోటీలలో 100 మీటర్ల పరుగు పందెంలో పదవ తరగతి విద్యార్థి ఉదయ్ ప్రథమ స్థానంలో, భరత్ రాజ్ ద్వితీయ స్థానంలో ప్రతిభ కనబరిచినట్లు



పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు శివ నాయుడు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయిలో అథ్లెటిక్స్ లో ప్రతిభ కనబరచిన ఈ విద్యార్థులు వరంగల్ జిల్లా పరిధిలోని హన్మకొండలో ఉన్న జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఆగస్టు 7 నిర్వహించనున్న రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పీ. నాగలక్ష్మి, పాఠశాల కరస్పాండెంట్ కే.ఎస్.వి. రవి ప్రకాష్ విద్యార్థులను, వారిని ప్రోత్సహించిన వ్యాయామ ఉపాధ్యాయులను అభినందించారు.

మున్సిపల్ కార్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన

అలంపూర్ : అలంపూర్ మున్సిపాలిటీ కార్యాలయాల నిర్మాణానికి బుధవారం అలంపూర్ పట్టణంలో శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అబ్రహం మాట్లాడుతూ మున్సిపాలిటీ బిల్డింగ్‌ను రూ. 1.50 కోట్లతో నిర్మించనున్నట్లు తెలిపారు. అంతకుముందు శంకుస్థాపన శిలాఫలకంను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమవెంకటేష్, వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి, కౌన్సిలర్లు సుదర్శన్ గౌడ్, జయలక్ష్మి, ఇంతియాజ్ ఆలి, షకీనాబీ, లక్ష్మీదేవి, కో ఆప్షన్ సభ్యులు అల్లాబకాస్ తదితరులు పాల్గొన్నారు.



నేడు ప్రజావేదిక

క్రిష్ణ : సామాజిక తనిఖీలు భాగంగా ఉపాధి హామీ పథకం పనులపై మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో గురువారం ప్రజా వేదిక ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీవో బీ. శ్రీనివాసులు తెలిపారు. బుధవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీడీఓ మాట్లాడుతూ మండల కేంద్రంలోని ఆయా గ్రామాల్లో జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ఆగస్టు 2021 నుంచి ఆగస్టు 2023 వరకు జరిగిన వివిధ పనులపై సామాజిక తనిఖీ బృందం వారం రోజులుగా క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి గుర్తించిన అంశాలపై మండల కేంద్రంలో ప్రజావేదిక నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పశువులకు టీకాలు వేయించాలి

ఉండవల్లి : పశువులకు టీకాలు వేయించాలని పశువైద్యాధికారి శిరీష అన్నారు. బుధవారం ఉండవెల్లి, మునగాల, బొంకూరు గ్రామాల్లోని పశువులకు టీకాలు వేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో పశువులు అనారోగ్యాలు పాలు కాకుండా కాపాడుకునేందుకు ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. 114 ఆవులు, 164 గేదెలకు టీకాలు వేసినట్లు తెలిపారు. మిగిలిన పశువులకు గురువారం కూడా టీకాలు వేయనున్నట్లు పేర్కొన్నారు.

నేటి నుంచి గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

నర్వ :మండలంలోని పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయనున్నట్లు మండల పశు వైద్యాధికారి అశోక్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ అవకాశాన్ని పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పశువులు రోగాల బారిన పడకుండా కాపాడుకోవాలని సూచించారు. నేడు బెక్కర్పల్లి,రాజుపల్లి,లంకాల గ్రామాలలో పశు వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

నేటి నుంచి జాతీయ నులిపురుగుల దినోత్సవం

జోగులాంబ గద్వాల/ధరూరు : జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం కార్యక్రమాన్ని గురువారం నుంచి అంగన్వాడీ సెంటర్లలో, స్కూళ్లలో, కాలేజీలలో నిర్వహిస్తున్నామని జిల్లా వైద్య శాఖ అధికారి శశికళ , డాక్టర్ స్రవంతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా, 1 - 2 సంవత్సరాలలో పు పిల్లలకు 1/2 ఆల్బెండజోల్ మాత్రను పొడిచేసి నీళ్లలో కలిపి స్పూన్ ద్వారా మింగిస్తారని, 2 - 19 సంవత్సరంలోపు విద్యార్థులకు ఒక ఆల్బెండజోల్ టాబ్లెట్‌ని చప్పరిచ్చి నమిలి మింగమని విద్యార్థులకు ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు సూచిస్తారని తెలిపారు. ఒకవేళ ఎవరైనా విద్యార్థులు కండ్ల కలక వ్యాధితో బాధపడుతూ ఉన్నట్లయితే వారికి వీఉూ ఖూక్ష్మఉఖచీణరోజు (10.8.2023) ఆల్బెండజోల్ టాబ్లెట్ ని ఉపాధ్యా యులు , అంగన్వాడీ టీచర్లు మింగిస్తారని సూచించారు. విద్యార్థులు ఎవరైనా కండ్లకలక వ్యాధితో బాధపడుతూ ఉంటే దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిని సంప్ర దించి చికిత్స పొందాలని సూచించారు. జులై 20న నిర్వహించాల్సిన జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని వర్షాలు ఎక్కువగా కురియడంతో స్కూళ్లకు, కాలేజీలకు పభుత్వం సెలవులు ప్రకటించడంతో నిర్వహించలేక పోయామని తెలిపారు.